SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303695

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 12—1—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 279 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి గురువారం
సచిత్ర వ్యాసాలతో, వ్యంగ్య చిత్రాలతో
సామాజిక వార్తలతో కలుపడుతున్నది
వారం వారం చదువుతున్నారా?




# ఒరిస్సాలో తాత్కాలికంగా రాష్ట్రపతి పాలన విధింపు: కేంద్ర నిర్ణయం

## శాసనసభను రద్దు చేస్తూ రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11: ఒరిస్సాలో తాత్కాలికంగా రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

రాష్ట్రపతి పాలనను విధించే ఉత్తర్వు పై రాష్ట్ర పతి నేటి రాత్రి సంతకం చేశారు.

ఈ ఉత్తర్వు ప్రకారం ఒరిస్సా శాసన సభ రద్దు అయింది.

ఒరిస్సాలో రాజకీయ పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అన్సారీ నివేదిక నేటి మధ్యాహ్నం రాష్ట్రపతికి అందింది.

రాష్ట్ర శాసన సభను సస్పెండ్ చేసి, తాత్కాలికంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించవలసిందిగా గవర్నర్ సిఫార్సుచేసివున్నారు.

దేశీయ వ్యవహారాలశాఖ ఈ నివేదికను పరిశీలించింది.

## గ్రామసేవకోద్యోగుల నిరాహార దీక్ష

### సోమవారం మరో 40 మంది చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 11: ఆంధ్ర ప్రదేశ్ గ్రామ సేవకులు, సేవికల సంఘం రాష్ట్ర కార్యాలయం ఎదుట జరుపుతున్న నిరాహారదీక్షలో నేడు ఆయిదవ రోజున శ్రీ. మాధవరెడ్డి నాయకత్వంలో 40 మంది చేరారు.

ఈ జిల్లాపరిషత్ కార్యక్రమానికి శాసన సభ్యులు శ్రీ కె.వి.రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రభుత్వోద్యోగులతో సమానంగా తమ కోరికలు కూడా పెంచాలని ఈ సందర్భంగా వారు కోరుతూ ఆందోళన ప్రారంభించారు.

## త్రివేణి సంగమంలో 20 వేల మంది స్నానం

### అర్ధ కుంభమేళా ప్రారంభం

అలహాబాదు, జనవరి 11: పవిత్ర పుష్య పౌర్ణమి సందర్భంగా నేడు మువారు 20 వేల మంది ప్రజలు(వీరిలో అధిక సంఖ్యాకులు అలహాబాద్‌కు చెందినవారు) త్రివేణి సంగమంలో స్నానం చేశారు. నెలరోజులపాటు జరిగే అర్ధకుంభ మేళా నేడు ప్రారంభమవుతున్నది.

మేళా ప్రాంతానికి వచ్చిన యాత్రికుల సంఖ్య అంచనా దానికన్న చాలా తక్కువగా ఉన్నది. మేళా జరిగే కాలంలో ఇక్కడ ఉండే మత సంస్థలవారు, కల్పవాసీలు మేళాకోసం జరిగిన ఏర్పాట్లు పట్ల అసంతృప్తి చెందుతున్నారు.

—:o:—

హైదరాబాద్, జనవరి 11: శ్రీకాకుళం జిల్లాలోని దంగభద్ర గ్రామంలో గత శనివారం నాడు 50 మంది వక్రపైట్లు రామకృష్ణ అనే వ్యక్తి యింటిపై దాడి చేసి ఆయనను బయటకు ఈడ్చుకువచ్చి చంపివేశారని, పోలీసులకు అధికార పూర్వకంగా వార్త అందింది.

## రాష్ట్ర అతివాద కమ్యూనిస్టు అభ్యర్థుల నాలుగు సీట్లకు పేర్లు ప్రకటన

విజయవాడ, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సీట్లలో తాము పోటీ చేసేవానిలో మొదటి నాలుగు సీట్లకు అభ్యర్థుల పేర్లను రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పోట్టూరి హనుమంతరావు నేడు ప్రకటించారు. మిగిలిన సీట్లకు అభ్యర్థుల పేర్లు ఈ నెల 13న ప్రకటిస్తారు.

నేడు ప్రకటించిన పేర్లు ఇవి:

(1) మిర్యాల గూడా (నల్గొండ జిల్లా) శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, (2) నర్సాపూర్ (పశ్చిమ గోదావరి)— శ్రీ ఉద్దరాజు రామం (ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ అధ్యక్షులు) (3) ఖమ్మం శ్రీ మంచికంటి రామకృష్ణారావు, (4) గుడివాడ (కృష్ణాజిల్లా) శ్రీ మానికొండ సుబ్బారావు, (జిల్లా పార్టీ కార్యదర్శి).

—:o:—

## ఎఫ్. సి. ఐ. చే ధాన్యం కొనుగోలు

### షిండేకు శ్రీ తెన్నేటి విశ్వనాథం తంతి

రాజమండ్రి, జనవరి 11: గోదావరి వరదల కారణంగా భారత ఆహార సంస్థ ఎఫ్. సి. ఐ. వారు ధాన్యం కొనుగోలును నిలిపివేశారని శ్రీ తెన్నేటి విశ్వనాథం కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ.డి. షిండేకు నిన్న తంతిద్వారా తెలియ చేశారు.

అభ్యర్థులు నిన్న ప్రయివేట్ గోదావరి వరదలను అడ్డుకు తీసుకుని, బ్యాంకు కొనుగోళ్ళను కొనసాగించవలసిందిగా ఆహార సంస్థకు ఆదేశించి, తద్విరుద్ధంగా రైతులకు లోపాడ వలసిందిగా ఆయన షిండేకు విజ్ఞప్తి చేశారు.

## కొత్తకాంగ్రెస్, కమ్యూనిస్టు సర్దుబాటుచర్చల్లో ప్రతిష్టంభన

(ఆంధ్రపత్రికకు ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: ఎన్నికల సర్దుబాట్లపై కొత్తకాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు పక్షాల మధ్య జరిగిన సంభాషణలు అకస్మాత్తుగా ప్రతిష్టంభనలో పడ్డాయి.

రాయలసీమ, తెలంగాణా జిల్లాలలోపొత్తు కుదుర్చుకొని, కోస్తా జిల్లాలో పోటీ పెడదామని కొత్తకాంగ్రెస్ నాయకులు అంటున్నప్పుడు ఒకసారి నిరోధం ప్రకటించిన పొత్తు కుదుర్చుకోవడం ఎట్లా సాధ్యపడుతుందని, తాము వారికి చెప్పినట్లు మితవాద కమ్యూనిస్టు నాయకులన్నారు.

ప్రజాస్వామ్య పక్షాల కూటమి వల్ల కొంత బెదురుపుట్టిన కొత్తకాంగ్రెసు నాయకులు తమను ఆహ్వానించినప్పుడు వీరైనన్ని స్థానాలు రాబట్టుకొనడానికి మితవాద కమ్యూనిస్టు నాయకులు యత్నించారు. రద్దయిన లోక్ సభలో మితవాద కమ్యూనిస్టు సభ్యుడ ఒకే ఒక్కరు వుండేవారు. ఆయన కడప నియోజకవర్గం నుంచి ఎన్నికయిన శ్రీ ఈశ్వర రెడ్డి.

అసలు ఏ యితర రాజకీయ పక్షం అసరా లేకుండానే ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధిక స్థానాలను కొత్తకాంగ్రెసూ గెలుచుకొనడం జరుగుతుందని, ఏదో ఎందుకైనా మంచిదన్న ఉద్దేశ్యంతో కొంచెం సర్దుబాటు చేసుకుందామని తాము యత్నిస్తున్నప్పుడు మితవాద కమ్యూనిస్టు పక్షంవారు కలసిరాక కొమ్మెక్కి కూర్చొనడం సమంజసంగాలేదని, కొత్తకాంగ్రెసు నాయకులు, మితవాద కమ్యూనిస్టు నాయకులకు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టులకు పూర్వం ఒకే ఒక స్థానం వుండేది కనుక, ఆ స్థానాన్ని వారికివదలడంతో బాటు మరో మూడు నాలుగు స్థానాలు—అంటే మూడు నాలుగు రెట్లు అయినప్పటికీ కొత్తకాంగ్రెసు నాయకులు అన్నారు. ఉన్నది ఉనికిపోగొట్టి రాజమహేంద్రవరం, ఏలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు స్థానాలలో ఏవో రెండు విధిగా యిచ్చి తీరాలని కమ్యూనిస్టు నాయకులు కోరారు.

కడపకు లోడు నెల్లూరు పుచుకొంటని కొత్తకాంగ్రెసు నాయకులు అన్నారు, కోస్తాలో పెద్దపట్టణం ఏదో పెట్టడం సాధ్యంకాని, అంతగా అయితే తెలంగాణాలో నల్గొండ జిల్లాలో ఒక స్థానం, యింకొకటి మరెక్కడైనా కావాలనుంటే సర్దుబాటు చేయడం చూసుకోవచ్చునని కొత్తకాంగ్రెసు నాయకులు అన్నారు. అక్కడితో రెండు పక్షాల మధ్య సంభాషణలు ఆగాయి.

ఇంతలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీకి వెళ్ళారు. ఆయన చేయి తిరిగి రావడంతో మళ్ళీ ఈ సంభాషణలు

(మిగతా 3 పేజీలో)

## రైతుల శిక్షణ, వ్యవహారిక అక్షరాస్యత పథకం విస్తరణ

### 4వ ప్రణాళికలో నంద జిల్లాలకు వర్తింపు: కేంద్ర విద్యామంత్రి డాక్టర్ రావు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11: రైతులకు శిక్షణ, వ్యవహార సంబంధమైన అక్షరాస్యతల నమిశ్రమ పథకం, నాలుగవ ప్రణాళికలో నందజిల్లాలకు విస్తరించబడుతుంది. కేంద్ర ప్రభుత్వం 3 సంవత్సరాల క్రిందట ఈ పథకాన్ని ప్రారంభించింది.

ప్రస్తుతం 25 జిల్లాల్లో మాత్రమే ఈ పథకం అమలులో వుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరం ఆఖరుకు అరవై జిల్లాలకు రుంది వర్తింప జేయబడుతుందని భావించబడుతున్నది

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు వ్యావహారిక అక్షరాస్యతపై గోష్ఠిని ప్రారంభిస్తూ నేడిక్కడ ఈ విషయాలు వెల్లడించారు. ఈ గోష్ఠి 9 రోజుల పాటు జరుగుతుంది.

వ్యావహారిక అక్షరాస్యత కార్యక్రమం ప్రస్తుతం లక్షమంది రైతులకు మాత్రమే ఏర్పింపజేయబడుతున్నదని, ఇందులో 51 వేలమందికి పైగా రైతులు వ్యవహారిక అక్షరాస్యత సంపాదించుకుంటున్నారని, కేంద్ర విద్యామంత్రి తెలిపారు.

వ్యవహారిక అక్షరాస్యత బోధనా పద్ధతులపై వచ్చే మార్చిలో జాతీయ గోష్ఠి నిర్వహించాలని విద్యాశాఖ సంకల్పించిందని, సాహిత్యం కృషికి ఒక జాతీ కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళిక తయారు చేయడానికి త్వరలో రచయితల గోష్ఠి ఏర్పాటు చేయాలని కూడా సంకల్పించబడిందని, డాక్టర్ రావు వివరించారు.

వ్యావహారిక అక్షరాస్యత పథకాన్ని అక్షరాస్యతా ఉద్యమంలో అంతర్భాగం చేయాలని చెబుతూ కిరోసిన్‌నూనె, దుడ్డుముక్కలు, పెట్రోమాక్సు దీపాలు, మ్యాపులు మొదలైన వాటికికూడా కేంద్రం గ్రాంటులు అవసరం కూడా విస్తరింగా వున్నదని, ఆయన చెప్పారు. ప్రజలు యీ కార్యక్రమాన్ని స్వంతం చేసుకుని, కేంద్ర సహాయం నిలిపివేయబడినా అనంతరం దాన్ని కొనసాగించేందుకు అవసరమైన నిధులను కూడా సమీకరించుకోవాలని ఆయన కోరారు.

రాయలసీమ, తెలంగాణా, కోస్తా ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన గోష్ఠికి అమెరికా సహాయసంస్థ తాత్కాలిక డైరెక్టర్ డా. పాల్ ఒవాస్లీ శనివారం నాడు హైదరాబాదులో ప్రారంభోత్సవం చేశారు.

## గుజరాత్ విద్యామంత్రి రాజీనామా: మొరార్జీ వికసి

### కొత్తకాంగ్రెస్‌లో చేరుతున్నట్లు గోర్ధన్‌దాస్ చొకావాలా ప్రకటన

అహ్మదాబాద్ జనవరి 11

గుజరాత్ విద్యామంత్రి శ్రీ గోవర్ధన్‌దాస్ చొకావాలా నేడు తమ మంత్రివర్గానికి రాజీనామా ఇచ్చి, సూరత్ నుంచి లోక్‌సభకు సంస్థాకాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్‌తో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.

తాము సంస్థా కాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చామనీ, కొత్త కాంగ్రెసులో చేరుతున్నామనీ కూడా ఆయన తెలిపారు.

జనసంఘ, స్వతంత్ర పార్టీలవంటి మతతత్వ, అభివృద్ధి నిరోధక పార్టీలతో సంస్థా కాంగ్రెస్ ఎలాంటి పొత్తును పెట్టుకోరాదనీ, ఈ పొత్తుకు తాము వ్యతిరేకులమనీ శ్రీ చొకావాలా పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ప్రజాస్వామ్య పోషణవిధం, లౌకిక సూత్రాల స్థాపనకు తాము వచ్చే ఎన్నికలలో పోటీ చేయగలమని చెప్పారు.

సంస్థా కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరడానికి ముందే శ్రీ చొకావాలా తమ రాజీనామాను ముఖ్యమంత్రికి సమర్పించారు.

శ్రీ చొకావాలా రాజీనామాను అంగీకరించి వంపినదిగా గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరాలు చేసినట్లు తెలుస్తోంది.

సంస్థా కాంగ్రెస్ పొత్తుకు విరుద్ధంగా రాజీనామా ఇచ్చిన రాష్ట్ర మంత్రులలో శ్రీ చొకావాలా మూడవవారు.

ఆర్థిక, పారిశ్రామిక శాఖల మంత్రి శ్రీ జస్వంత్ మెహతా వ్యాఖ్యానిస్తూ శ్రీ చొకావాలా ధైర్యంతో నిర్ణయం తీసుకున్నారనీ ఆయన చిత్తశుద్ధితో సిద్ధాంతాల పట్ల పూర్తి విశ్వాసం గలవారనీ అన్నారు.

### చొకావాలా రాజీనామా ఆమోదం

గుజరాత్ విద్యామంత్రి శ్రీ చొకావాలా రాజీనామాను ముఖ్యమంత్రి నలభాయి గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ ఆమోదించారు

## బొలీవియాలో తిరుగుబాటు యత్నం

లాపాజ్,—బొలీవియా—జనవరి 11: అధ్యక్షుడు జాయాన్ జోస్ టోర్స్ నాయకత్వాన గల ప్రభుత్వాన్ని కూలదోయమని పాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నట్లు బొలీవియా అంతరంగిక వ్యవహారాల మంత్రి నేటి తెల్లవారు జామున ప్రకటించిన వెంటనే లాపాజ్ నగరంపై ఫైటర్ విమానాలు ఎగురుతూ మర తుపాకులతో కాల్పులు సాగించాయి.

## భారత్, కెనడా సత్సంబంధాలు

### శ్రీమతి గాంధి ట్రూడియూల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 11: కెనడా ప్రధాని శ్రీ పియేర్ ఇలియట్‌ట్రూడియూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఉభయ దేశాల మధ్య స్నేహం, సహకారాల పెంపుదల గురించి గొప్పగా చెప్పారు.

భారత రాజధానికి శ్రీ ట్రూడియూను ఆహ్వానిస్తూ, ఆయన రాక వల్ల భారత్‌కు కెనడా మరింత సన్నిహితమైందని, శ్రీమతి గాంధి అన్నారు.

గడచిన రెండు రోజులుగా ఆగ్రా, జైపూర్ సందర్శించిన శ్రీ ట్రూడియూ రాయల్ కెనడియన్ సాయుధబలాలకు చెందిన ప్రత్యేక విమానంలో నేడిక్కడకు వచ్చారు.

భారత్ జనాభా చాలా ఎక్కువయినందుకుగా, ఈ దేశం ఎదుర్కొంటున్న సమస్యలను మరే దేశపు సమస్యలతోను పోల్చడానికి వీలు లేదని, శ్రీమతి గాంధి అన్నారు.

పెరుగుతున్న అర్థిక వ్యత్యాసాలు, సంపన్న వర్తమాన దేశాల సరసన పెరుగుతున్న న్యూనతాభావాన్ని తగ్గించవలసిన ఆవశ్యకతను గురించి ఆమె ప్రస్తావించారు.

తమ భారత్ పర్యటన, భారత్, కెనడా దేశాల ప్రజలను ఏకం చేస్తున్న నిరంతర స్నేహపాత్రులను సూచిస్తున్నదని, శ్రీ ట్రూడియూ తమజవాబులో చెప్పారు.

ఇది వరలో తాము వచ్చినప్పటికన్నయూసారి హెచ్చుగా భారతీయ గ్రామాలను, పనిరాలను దేవాలయాలను సందర్శించాలని అభిలషిస్తున్నామని శ్రీ ట్రూడియూ పేర్కొన్నారు.

ఆయన ఇక్కడకు వచ్చిన వెంటనే గౌరవ వందనం స్వీకరించారు.

సంప్రదాయకమైన పుష్పాలు ధరించిన బాలికలు, శంఖారావాలతో ఆయనకు స్వాగతం చెప్పారు. నందన స్వీకరణ స్థానం నుంచి రాష్ట్రపతి భవనం వరకు ప్రముఖులున్న ప్రత్యేక పామియూవాకు ఆయన నడిచి వెళ్లినప్పుడు ఆ బాలికలు ఆయనపై రోజా పూల రేకులు చల్లారు. కెనడియన్ దవుత్యాధికారుల పిల్లలు చిన్న చిన్న కెండాలు ఊపారు.

విమానాశ్రయంలో లాంచనాలు పూర్తయిన తర్వాత శ్రీ ట్రూడియూ, శ్రీమతిగాంధి కారులో ఊరేగింపుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు.

రాష్ట్రపతి భవన్ చేరగానే శ్రీ ట్రుడియూ మరా దంపతులకు శ్రీమతి గాంధిని కలుసుకున్నారు

ఆయన నేటి రాత్రి శాస్త్రీయ నృత్య, సంగీతకారుల కార్యక్రమానికి హాజరవుతారు. బ్రిటిష్ ప్రధాని శ్రీ హీత్, ప్రధాని శ్రీమతి గాంధి కూడా దానికి హాజరవుతారు.

## కర్నూలు జిల్లాలో సంస్థా కాంగ్రెసు నాయకుల పర్యటన

కర్నూలు, జనవరి 11: కర్నూలుజిల్లాలో సంస్థాకాంగ్రెసు తరపున శ్రీ నీలంసంజీవరెడ్డి, శ్రీమతి తారకేశ్వరి సిన్హా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య యింకా తదితర రాష్ట్ర నాయకులు తొలి నెల 17 18, తేదీలలో పర్యటిస్తారు. సంధ్యా లోక్‌సభ నియోజక వర్గానికి సంస్థా కాంగ్రెసు తరపున శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య పోటీచేస్తున్నారు. ఈ సందర్భంలో ఈ నెల 17వ తేదీన మార్కాపురం, కరంపం, గిద్దలూరు పట్టణాలలో పై నాయకులు సంస్థా కాంగ్రెసు పార్టీ ఏర్పాటుచేసిన బహిరంగ సభలలో పాల్గొంటారు. 18వ తేదీన వందల్లాల తాలూకాలోను 19వ తేదీన అళ్ళగడ్డ తాలూకాలోను పర్యటిస్తారు.

శ్రీ నీలంసంజీవరెడ్డికి శ్రీమతి తారకేశ్వరి సిన్హాకు మనమైన స్వాగత మివ్వడానికి పై పట్టణాలలో ఆహ్వాన సంఘాలు, భారీ ఎత్తున బహిరంగ సభలు జరపడానికి ఏర్పాట్లు చురుకుగా జేస్తున్నారు. (స్వ. వి.)

## కొత్తకాంగ్రెసు, ఎస్.ఎస్.పి చర్చలు విఫలం

### —ప్రేమభాసిన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11: కొత్త కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల మధ్య ఎన్నికల సర్దుబాటు విషయమై జరిగిన చర్చలు విఫలమైనవి.

ఎస్. ఎస్. పి. స్వంతంగా ఇప్పుడు 100 లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తున్నది.

ఎన్నికల సర్దుబాట్లపై జరిగిన చర్చలు విషయం కావడానికి కొత్త కాంగ్రెస్ బాధ్యులయిన ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడిక్కడ ఒక ప్రకటనలో ఆరోపించారు.

తమకు లోక్‌సభలో పూర్తి మెజారిటి వచ్చేటట్లు సీట్లు సర్దుబాట్లు జరగాలని కొత్త కాంగ్రెసు పట్టుపట్టిందని, ఈ విధంగా సీట్లు సర్దుబాట్లు చేసుకొనడం ద్వారా తన పార్టీలో అంతర్గతంగావున్న లోపాలను పరిష్కరించుకోవాలని ఎత్తు వేసిందని, ఈ కారణాల వలనేగాక చర్చలు విఫలమైనవని ఆయన తెలియ జేశారు.

రద్దు అయిన లోక్‌సభలో వచ్చిన స్థానాలు కూడా కొత్తకాంగ్రెస్ ఆశించరాదని అన్నారు.

తమ పార్టీ అధ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి పి. ఎస్. పి. కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఈ నెల 21వ తేదీన ఢిల్లీలో సమావేశమవుతున్నది.

శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడిక్కడ ఒక ప్రకటనలో ఈ విధంగా తెలియ జేశారు:

"పి. ఎస్. పి. మహాసభ తీర్మానం మేరకు పార్టీ పార్లమెంటరీ బోర్డు జనవరి 5వ తేదీన ఢిల్లీలో సమావేశమైంది. ఆరవ తేదీన కొత్త కాంగ్రెసు నాయకులను కలుసుకుని జాతీయ స్థాయిలో రెండు పార్టీల మధ్య ఎన్నికల సర్దుబాట్లపై రెండు పార్టీల మధ్య జరిగిన సంభాషణలు మొదలైనవి. పి. ఎస్. పి. స్వయంగానే అభ్యర్థులను నిర్ణయించి ఎన్నికలలో పోటీ చేస్తుంది.

బాట్లు సాధ్యమా కాదా అనే విషయమై చర్చించింది. పరస్పరం సర్దుబాట్లు చేసుకొనడం ద్వారా మధ్యంతర ఎన్నికలలో రెండు పార్టీలు పోటీచేయాలని ఉభయ పార్టీల నాయకులు సాధారణాభిలాషను వ్యక్తం చేశారు. ఉభయ పార్టీల ప్రధాన కార్యదర్శులు సమావేశమై చర్చలు జరపాలని నిశ్చయించారు.

ఈ అంగీకారం ప్రాతిపదికగా కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. బహిరంగపరచిన నేను పెక్కుసార్లు కలుసుకున్నాము. కాని మా చర్చలు విఫలమైనవని తెలియ పరచడానికి విచారిస్తున్నాను.

చర్చల విఫలం కావడానికి దాని తీసివేత కారణాలను నేనీ దశలో వివరించడం లేదు. కాని రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను తమ అంతర్గత కీలాలాలను పరిష్కరించుకొనడానికి, లోక్‌సభలో మెజారిటీ సీట్లు సంపాదించుకొనడానికి కొత్తకాంగ్రెసు ప్రయత్నించింది.

మైసూరులో పి. ఎస్. పి. నుంచి వైదొలగినవారికి అక్కడి పి. ఎస్. పి. నియోజకవర్గాలను కొత్తకాంగ్రెసు కేటాయించింది. పైగా యితర పార్టీలతో సంబంధాల విషయంలో సమర్థన నియమావళికి కొత్త కాంగ్రెసు కట్టుబడి వుండడం లేదు.

అందుచేత జాతీయ స్థాయిలో ఎన్నికల సర్దుబాట్లపై రెండు పార్టీల మధ్య జరిగిన సంభాషణలు విఫలమైనవి. పి. ఎస్. పి. స్వయంగానే అభ్యర్థులను నిర్ణయించి ఎన్నికలలో పోటీ చేస్తుంది.

వీలునామా ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలు జాయింట్ సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసులో

Will case No 2 of 1970

ఇందుమూలా అందరకు తెలియనగునది యేమనగా ఏలూరు తాలూకా పత్రంపాడు గ్రామం కాపురస్తులు మండవ వెంకటరత్నం అను శరణుతుకుమారుడైన మండవ మాణిక్యాలరావు 1—6—1970 తేదీన తన తాలూకు ఆస్తి గురించి తన అనంతరం జరుగవలసిన ఏర్పాటులు చేయుటలో తన అనంతరం తన ఆస్తిని తన తండ్రి మండవ వెంకటరత్నం తాను జీవితకాలం అన్యాక్రాంత హక్కులు లేకుండా అనుభవించుటకున్ను పిలువామాదారు యొక్క భార్య పిణాదేవికి నెలకి రూ.25—00 చొప్పున ఆమె జీవితకాలం మనోపరి యిచ్చుటకున్నూ సదరు వెంకటరత్నం జీవితానంతరం పిలువామాదారు యొక్క సోదరులు పూర్ణచంద్రరావు, మురళీకృష్ణులు సదరు ఆస్తిని స్వాధీనపరుచుకుని సర్వసంపూర్ణ హక్కులతో అనుభవించుటకున్ను సదరు పిణాదేవికి సదరు పైన చెప్పిన ప్రకారం నెలకి రూ. 25 లు చొప్పున ఆమె జీవిత కాలం మనోపరిత్తి యిచ్చుటకున్ను పిలువామాదారు సదరు పిణాదేవికి సదరు ఆస్తిని అమ్మి వేయుటకు ఉద్దేశించి సదరు పూర్ణచంద్రరావు, మురళీకృష్ణులు తిర్చుటకున్ను ఏర్పాటు చేయుట నొక పిలువామాను వ్రాయించి నట్లున్ను సదరు పిలువామాదారు రిజిస్ట్రీ చేయించకుండా 25—6—1970 తేదీన చనిపోయినట్లున్ను తెలుపునూ సదరు పిలువామాను రిజిస్ట్రీ నిమిత్తము యీ ఆఫీసులో 14—12—1970 తేదీన దాఖలు చేసియున్నారు.

సదరు పిలువామా ఉత్పత్తి విషయమై 16—1—1971 తేదీన యీ ఆఫీసులో విచారణ జరుగును.

కావున సదరు పిలువామా ఉత్పత్తి విషయమై ఆక్షేపణలున్నవారు సదరు వాయిదా తేదీని యీ ఆఫీసులో జరుగు విచారణలో పాల్గొని తమ ఆక్షేపణలను తెలుపగోరుదును.

వల్లూరి వెంకటేశ్వరరావు,
జాయింట్ సబ్ రిజిస్ట్రార
ప.గో.జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, ఏలూరు.
తేదీ: 16—12—1970.



వెనియూగము తిత్వశాఖ

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సులో సబ్—ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములకు సెలక్షన్ పూర్తి అయింది. ఎన్నికైన వారికి ఆ విషయము తెలియజేయబడినది.

davp. 591(61)79



అమ్మకము

పక్షున్ను శుద్ధము చేయుటకు వారియు రిడ్జింగ్‌లకు మేలైన అన్ని రకముల 'కాటన్ పక్షు' మేము పక్షులు చేయు గలము. వివరములకు వ్రాయండి: ఇంపీరియల్ పెక్స్‌టైల్ వేస్టు కంపెనీ, 169, బ్రాడ్ వే, మద్రాసు-1. ఫోన్: 20192.



రాఫిల్ టిక్కెట్లు

తమిళనాడు టిక్కెట్లు 10 వరుసలు రిజిస్టర్డు పోస్టు ద్వారా రు. 21—50. తమిళనాడు గ్రూపు 25 టికెట్లు 100 టిక్కెట్లు. 1 టికెట్ రు.10/— 5 టికెట్ రు.5—00. వివరములకు: K. V. రమణి, 34/2550, R. G. S. Koil St, తంజావూరు—1, (తమిళనాడు).



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటీసు

కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాద్, వారిచే జారీచేయబడిన తేదీ 23—12—1970 నం చెందిన నోటీసుయందలి రెండవ షరతులు మరియు నిబంధనలలోని 11వ నిబంధనను పాక్షికముగా సవరించుచూ, యిందువలన తెలియజేయునదేమనగా ఆర్డినెన్స్ [టీడి] ఆకులు కొనుటకు దాఖలుచేయబడు టెండర్లను కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాద్ వారి ఆఫీసులో 1971 జనవరి 19వ తేదీ మంగళవారం సా. 5 గంటలవరకు అందుకొనబడును.

సం/ వి. ఎస్. శాస్త్రి,
డిప్యూటీ కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాద్



కంకిపాడు గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

Roc No. 921/70 A1. Dt. 8—1—71

కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామపంచాయితీకి సంబంధించి యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు తి. 22—1—71వ తేదీ శుక్రవారము సాయంత్రం 4—00 గంటల వరకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారము యివ్వబడినవారిచేగాని స్వీకరించబడి అదే రోజు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు దాఖలు చేయువారు పంచాయితీ ఆఫీసునందు సెడ్యూలు 1—50 చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. సకలములో రాని, డిపాజిట్టు లేని టెండర్లు, ఆమోదించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనివేళలో పొందవచ్చును.

| క్రమ నం. | పని వివరము | కాలపరిమితి సంఖ్య | డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | 31,800—00 రూపాయలకు రోడ్డు పనులు మరియు 6" పక్కా డ్రైనులను చేయవలయును. | రూ. పై. | 5% |
| 2. | ఆర్. సి. సి. పోల్సు 7 అడుగుల పొడువు, ఆడుగున 6 అంగుళములు టాపు 4 అంగుళములు గం గ్రేసులు చేసిన పోల్సు అప్రూవ్డ్ పరకు నుండి. | 150. | 120—00 |

(సం.) వి. విశ్వేశ్వర్రు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కంకిపాడు పంచాయతి.



టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్ల నియామకము

హైదరాబాదు టెలిఫోన్ డిస్ట్రిక్టులో టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్ల కొదరుని నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం . 150—5—160—8—240—ఇబి—8—280—10—300 మరియు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు అనుమతించబడు సౌధారణ నిబంధనలు:

ఖాళీలసంఖ్య: సుమారు ఆరుందు. ఇందులో ఒకటి షెడ్యూలు కులములకు, ఒకటి మాజీ సైనికులకు కేటాయించబడినవి.

వయోపరిమితి: 1—7—1970 తేదీకి 18 నుండి 24 సంవత్సరములు. గరిష్ఠ వయోపరిమితి షెడ్యూలు కులములు, మాజీ సైనిక సిబ్బందికి, వృత్తి కోర్సులందిన స్వర్ణకారులకు మరియు అభ్యర్థులకు మూడవలో పేర్కొన్న కొన్ని వర్గములవారికి నిబంధనల మేరకు సడలించబడును.

అర్హతలు: ఇంటర్మీడియెట్ సైన్సు లేక సమాన పరీక్షను ఫిజిక్స్, మాథమాటిక్స్‌లు సబ్జెక్టులుగా ఉత్తీర్ణులై యుండవలెను. లేదా మూడు సిండ్ల డిగ్రీ కోర్సు మొదటి యేడాది కోర్సును ఫిజిక్స్, మాథమాటిక్స్ సబ్జెక్టులతో విజయవంతముగా పూర్తిచేసి ఉండవలెను. లేదా కేంద్రప్రభుత్వము గుర్తించిన ఇంజినీరింగ్ డిప్లొమాలో ఒకదానిని కలిగియుండవలెను. లేదా పైజిక్స్ మాథమాటిక్స్ సబ్జెక్టులతో (పి ఇంజినీరింగ్ కోర్సును విజయవంతముగా పూర్తిచేసి ఉండవలెను.

గమనిక: అర్హత గల అభ్యర్థులను సి. కు. మాజీ సైనికులకు మరి రిజర్వేషనులకు లోబడి యోగ్యతానుక్రమమునకు ఇంటర్మీడియెట్ సైన్స్ లేక సమాన పరీక్షలో పొందిన మార్కులు మరియు హెచ్చైన ద్యార్హతలు, స్పోర్టు అర్హతలకు యిచ్చే లోనను మార్కులనుసరించి నివ్విక చేయబడును.

ఫీజు: నిన్నికైన అభ్యర్థులకు 9 నెలల శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలమునలో నెలకు రు. 100 వంతున అలవెన్సు చెల్లించబడును.

అభ్యర్థులు నిర్ణీత పారమములలో దరఖాస్తు చేయవలెను. ఈ పారమములను జిల్లా మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారినుండి పొందవచ్చును. ఇందుకు రూ. 5 విలువ గల పోస్టు ఆఫీసు రసీదును సమర్పించవలెను. (సి. కు. కు. అయి చెందిన అభ్యర్థులు దరఖాస్తు ఫారం రుసుము రు. 1—25నూ తగ్గించి కులి అర్హతా ద్వారా లేదా పోస్టల్ ఆర్డర్లు, చెక్కుల ద్వారా రుసుము చెల్లించిన స్వీకరించబడదు. పూరించిన దరఖాస్తులను అవసరమైన డాకుమెంట్లతో సరాసరిగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ప్రభుత్వ పరీక్షలలో ఉద్యోగము చేస్తున్నవారు తమ శాఖాధికారి ద్వారా జిల్లా మేనేజరు వారి కార్యాలయము, టెలిఫోన్స్, హైదరాబాద్—33 నకు 1—2—1971 తేదీకి యించకుండా అందునట్లు పంపవలెను. క్రమముగా లేని దరఖాస్తులు మరియు అసంపూర్ణముగా నున్నవి నిరాకరింపబడును.

హైదరాబాద్ జిల్లా మేనేజరు.

తేదీ. 711(96)70


## బీహార్ కొత్త కాంగ్రెస్ అభ్యర్థుల ప్రతిభ్రత్తి గ్రాలచే హో జాబితాల సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 11 : బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ అధ్యక్షతన ఉన్న పి. సి. సి. బృందం ఆమోదించిన లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితా ఏకగ్రీవంగా నిర్ణయింపబడ్డది కాదు అని ఫరూపురు బీహార్ స్టేట్ కొత్త కాంగ్రెసు నాయకులు వివరం లేవదీశారు. వారు కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు వేరే జాబితా తయారు చేసి పంపించారు.

బీహార్ లోక్‌సభ స్థానాలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ తయారు చేసి పంపించిన జాబితా స్థానే ఆమోదించిన నలభైని అంటూ వారు వేరే ఒక జాబితా పంపించారు.

మాజీ మంత్రి అయిన శ్రీ కేదారపాండే, బీహార్ శాసనసభా పక్ష మాజీ ఉపనాయకులు శ్రీ ఎల్. ఎన్. రూపీరు యిరువురు ప్రధాన మంత్రికి కొత్త కాంగ్రెసు అధ్యక్షులకు ఒక వినతి పత్రం పంపించారు. అందులో వారు శ్రీ ఎ. పి. శర్మ తయారు చేసిన జాబితా బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిన జాబితాకాదు అని పేర్కొన్నారు. ఈ జాబితా బీహారు కొత్త కాంగ్రెసువాదుల అభిమతాన్ని ప్రతిబింబించటం లేదు అని వారు పేర్కొన్నారు.

శ్రీ పాండే, శ్రీ రూపీ వేరే ఒక అభ్యర్థుల జాబితాను తయారుచేసి పంపించారు. కేంద్ర పార్లమెంటరీ బోర్డు బీహార్ అభ్యర్థులను నిర్ణయించే ముందు నేడు యీ జాబితాను కూడా పరిశీలించగలదని భావిస్తున్నారు.

## యు. పి. లో 60 సీట్లపై త్రిపక్షకూటమి పార్టీల సర్దుబాటు

లక్నో, జనవరి 11: యు. పి. కి చెందిన లోక్‌సభ స్థానాలలో 60 స్థానాల విషయంలో త్రిపక్ష కూటమిలోని సంస్థా కాంగ్రెస్, సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘముల మధ్య అంగీకారం కుదిరింది.

ఈ 60 స్థానాలలోను సంస్థా కాంగ్రెసు 27, జనసంఘము 20, ఎస్. ఎస్. పి. కి 13 స్థానాలను కేటాయించారు.

మిగిలిన 23 స్థానాల విషయంలో తరువాత చర్చలు జరుపుతారు.

యు. పి. సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు బనార్సీదాస్ కుటుంబంలో విషాద సంఘటన వలన నిన్నటి చర్చలు వాయిదా పడినవి.

### 8వ కాలం తరువాయి

అని పాత కాంగ్రెసు అభివృద్ధి నిరోధక శక్తులతో చేతులు కలిపి కోటీశ్వరుల అండతో రంగంలోకివచ్చింది. ప్రజల సౌభాగ్యానికి కొన్ని మార్పులు తేవాలని యోచించిన ఇందిరకు రాజ్యాంగంలో కొన్ని చిక్కులు రావడం వల్ల ప్రజల వద్దకు వెళ్లి ప్రజా వాణి తెలుసుకున్న తర్వాతనే ఈ మార్పులు తేవాలని, ఏడాదివరకు అధికారం ఉన్న పార్లమెంటు రద్దు చేసి ఎన్నికలు పెట్టడం జరిగింది. రాబోవు ఎన్నికలలో పూర్వం గ్రామ పెద్దలనేకాక, నేరుగా పోలర్లను కలుసుకునే పద్ధతి గ్రామాలలోని, గూడెంలోనివారి నిత్య జీవిత సమస్య పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలి.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో మనకు ఉన్న ప్రమాదం కమ్యూనిస్టుల వల్లనేగాని, 10 మంది ఉన్న పాత కాంగ్రెసువారివల్ల కాదు. జిల్లాలో ఉన్న కమ్యూనిస్టుపార్టీ ఏదయినా వారి బలం అంతా శ్రామిక ప్రజలలోనే ఉంది. కాంగ్రెసు కార్యకర్తలు ఈ ఎన్నికలలో వారికి స్థానం లేకుండా చేయాలి.

నాయుడునాగేశ్వరరావు వందనసమర్పణచేశారు.

## 7 స్థానాలఅభ్యర్థులసర్దయంపాయిదా

### రాష్ట్రంనుంచి కొత్త కాంగ్రెసు అభ్యర్థుల జాబితా : పార్లమెంటరీబోర్డు నిర్ణయాలు

న్యూఢిల్లీ, జనవరి 11 : లోక్‌సభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుంచి సిటీ చేసే కొత్త కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలో నైదేళ్లల ఉపముఖ్యమంత్రి శ్రీ మహమ్మదీ యూనస్ సలీమ్ పేరు మినహాయించి బడింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షుడు తెల్పిన సిఫార్సులను పరిశీలించేందుకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిన్నసాయంత్రం సమావేశం జరిపిన అనంతరం ఈవిషయం తెలియవచ్చింది.

మూడవ లోక్‌సభలో శ్రీ సలీమ్ తెలంగాణా లోని నల్లగొండకు ప్రతినిధ్యం వహించారు.

కేంద్ర పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ అభ్యర్థిత్వాన్ని బోర్డు ఆమోదించింది. కేంద్ర మంత్రిమండలిలో తెలంగాణా ప్రాంతానికి చెందిన రెండవ వ్యక్తి ఈయనే.

పెద్దపల్లి (రిజర్వు) నియోజకవర్గంనుంచి కొత్త కాంగ్రెసు టికెట్టుపై పోటీ చేయాలో లేక తొలుతనుకున్నట్లు తెలంగాణా ప్రజానీకి టికెట్టుపై పోటీ చేయాలో శ్రీ కృష్ణ స్వయంగా నిర్ణయించుకోవాలని బోర్డు అభిప్రాయపడింది.

ఈ ఇద్దరు ఉపమంత్రుల నియమంలో పై నిర్ణయానికి రావడము కాక, తెలంగాణా ప్రాంతం అభ్యర్థుల—ఆ ప్రాంతంనుంచి లోక్‌సభకు మొత్తం 14 స్థానాలు ఉన్నాయి—నియమంలో తన నిర్ణయాన్ని బోర్డు నేటి వరకు వాయిదా వేసింది.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలోని నిండు స్థానాల విషయంలో కూడా బోర్డు తుది నిర్ణయం తీసుకోవలేదు.

తెలంగాణాలో ప్రజాసమితితోనూ, ఇతర ప్రాంతాలలో వామపక్షాలతోనూ సర్దుబాట్లు చేసుకునే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం చేయడం జరిగింది.

ఎన్నికల సర్దుబాట్లకు గల అవకాశాలను తుది నిర్ణయంలో అన్వేషించేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన ప్రజా సమితి నాయకులు డాక్టరు ఎం. చెన్నారెడ్డి నిన్న రాత్రి ఇక్కడకు వచ్చి న్నారనినిన్నసాయంత్రం వార్తలు అందాయి.

అయితేఅయిన నిన్న సాయంత్రం హైదరాబాదునుంచి వచ్చిన సమాచారంలో లేదు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇతర కేంద్ర మంత్రులు శ్రీ కె.రఘురామయ్య (గుంటూరు), డా. కె. ఎల్. రావు (విజయవాడ), శ్రీ పి. పార్థసారథి (రాజంపేట) గారలను తిరిగి నామినేట్ చేయడానికి బోర్డు నిర్ణయించింది.

ఇద్దరు రాష్ట్ర మంత్రులు— శ్రీ పి. అంకిరెడ్డి (పసిదరావు ఒంగోలుమంచి), శ్రీ ఎన్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు అనకాపల్లి నుంచి, ఈ మారు లోక్‌సభకు పోటీ చేస్తారు.

శ్రీ నాళ్ళాయుడు విషయంలో జరిగిన నిర్ణయం తాత్కాలికమైనది. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కుమారుడు ఆ స్థానం నుంచి పోటీ చేయాలని అభిలషిస్తున్నారు.

మరొక తాత్కాలిక అభ్యర్థి రాజ్యసభ మాజీ సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణ రెడ్డి అయిన కడప నియోజకవర్గంనుంచి పోటీ చేయగలరని అశిస్తున్నారు.

వామపక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు కుదిరే పక్షాన మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. తుళ్ళరరెడ్డికి పోటీ చెప్పడం ఇష్టం కాకపోవచ్చు. కాబట్టి తుళ్ళర అభ్యర్థిత్వం తాత్కాలికమైనది.

ఆనరాపురం నుంచి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి అభ్యర్థిత్వాన్ని కూడా బోర్డు ఆమోదించింది.

నదీనీరియంత్రణం చేయుచున్న రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు అభ్యర్థిత్వం విషయమై తుది నిర్ణయం జరుగలేదు. ఆయన నరసాపురం నియోజకవర్గంనుంచి పోటీ చేయదలచుకున్నారు.

ప్రస్తుత రాజ్యసభ సభ్యులుగా ఉన్న కేంద్ర మంత్రులు శ్రీయుతులు డి. సంజీవయ్య, కె.వి. రఘునాథరెడ్డిగారలు ఈ ఎన్నికలలో పోటీ చేయరు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. వరపురెడ్డి పెక్కు స్థానాలకు తాము సిఫార్సు చేసిన అభ్యర్థుల విషయంలో బోర్డు ఆమోదం పొందగలదనీ, మొత్తంమీద ఇంతకుముందు సభ్యులుగా ఉన్నవారందరికీ టికెట్టు లభిస్తాయనీ.

మూడు నాలుగు రోజుల వ్యవధిలో బోర్డు యీ దిగువ అభ్యర్థులను లాంఛన ప్రాయంగా ప్రకటిస్తుంది. (శ్రీకాకుళం— శ్రీ బి. రాజగోపాలరావు, పార్వతీపురం— శ్రీ సత్యనారాయణరావు, బొబ్బిలి, కె.నారాయణరావు భద్రాచలం—శ్రీమతి రాధాబాయ్, అనకాపల్లి — శ్రీ ఎన్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు (తాత్కాలికం), కాకినాడ— శ్రీ సంజీవరావు (శ్రీ వల్లంరాజు కుమారుడు), రాజమండ్రి— శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు, అమలాపురం— శ్రీ బి. ఎన్. మూర్తి, ఏలూరు— శ్రీ కె. సూర్యనారాయణ, బి. డి. నాథ— శ్రీ మాగంటి అంకినీడు, విజయవాడ— డాక్టర్ కె. ఎల్. రావు, జంగారెడ్డి— శ్రీ ఎం. వాసుదేవరావు (గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు), ఒంగోలు— పి. ఎ. ప్రసాదరావు గుంటూరు— శ్రీ కె. రఘురామయ్య, నరసరావుపేట— పద్మ మదిన్నగం, కావలి— శ్రీ పి. వెంకటరెడ్డి, చిత్తూరు— శ్రీ పి. నరసింహారెడ్డి, రాజంపేట— శ్రీ పి. పార్థసారథి, అనంతపూర్— శ్రీ అంతోనిరెడ్డి.

తెలంగాణా ప్రాంతం

నిజామాబాదు— శ్రీ రామగోపాలరెడ్డి (మాజీ శాసనసభ్యుడు), అదిలాబాదు— శ్రీ పి. గంగారెడ్డి, ఖమ్మం— శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, నల్లగొండ— శ్రీ వి. వరసింహారెడ్డి, మిర్యాలగూడ— శ్రీ జి. ఎస్. రెడ్డి, పెద్దపల్లి— శ్రీ ఎం. ఆర్. కృష్ణ

మూడవ లోక్‌సభ సభ్యులుగా ఉండి ఈ మారు పోటీ చేయనివారిలో సినీనటుడు శ్రీ కె. జగ్గయ్య ఒకరు. ఈయన ఒంగోలు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు.

విశాఖపట్టణం నియోజకవర్గం విషయంలో బోర్డు ఎట్టి నిర్ణయానికి రాలేదు. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో కొత్త కాంగ్రెసు పోటీ పెట్టకపోవచ్చు.

నెల్లూరు, తిరుపతి, హిందూపూర్, కర్నూలు, నంద్యాల, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, హైదరాబాదు, సికింద్రాబాద్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, వరంగల్ నియోజకవర్గాలనుంచి పోటీ చేసే అభ్యర్థుల విషయమై ఇంకా నిర్ణయాలు జరుగలేదు.

## జోర్డాన్‌లో త్రివ్ర పోరాటం

### శాంతి పునరుద్ధరణకు సాదత్ విజ్ఞప్తి

కైరో, జనవరి 11: జోర్డాన్‌లో నెలకొనిన అధ్యాన్న పరిస్థితిపై చర్చించడానికి అమ్మాన్‌కు ప్రతినిధివర్గాలను పంపవలసినదిగా ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ అరబ్ రాజ్యాల అధినేతలకు విన్న విజ్ఞప్తి చేస్తూ టెలిగ్రాములు పంపారు. ఉత్తర జోర్డాన్‌లో ఇటీవల ప్రభుత్వ దళాలకు, పాలస్తీనా గెరిల్లాలకు మధ్య పెద్ద యెత్తున పోరాటం చెలరేగింది.

జోర్డాన్ రాజ హౌస్టేన్ ప్రస్తుతం లండన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లండన్‌లోని ఈజిప్టు రాయబారి, జోర్డాన్ రాజును కలుసుకుని చర్చించవలసిందిగా సాదత్ ఆదేశాలు పంపారు.

లోగడ జోర్డాన్ రాజు ఇచ్చిన హామీలకు జోర్డాన్‌లో ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు విరుద్ధంగా వున్నవని ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ అభిప్రాయపడ్డారు.

## స్వతంత్రమైన విదేశాంగవిధానం: జనసంఘం ప్రణాళిక హామీ

న్యూఢిల్లీ, జనవరి 11: సొంత కాళ్లపై నిలబడగల ఆర్థిక వ్యవస్థ, దేశరక్షణ విషయంలో పూర్తిగా స్వయం శక్తి, స్వతంత్ర పైన విదేశాంగ విధానం, అణ్వస్త్ర నిరోధక సరోధకశక్తి, అభివృద్ధి ముప్పుగు అంతాల జనసంఘం నిన్నటి ముసాయిదా ప్రణాళికలో పొందుపరచబడ్డాయి.

నేటినుంచి ఇక్కడ ప్రారంభం కానున్న జన సంఘం కేంద్ర కార్యవర్గం యీ ముసాయిదాపై చర్చ జరిపి దీనిని ఆమోదించవలసి ఉన్నది.

ఈ ముసాయిదా ప్రణాళికను ముగ్గురు కలసి తయారు చేశారు. ఈ కమిటీలో శ్రీఖాయ్‌మహావీర్, శ్రీ డి. బి. తేంగ్రా, శ్రీ కె. ఆర్. మాల్కానీ లున్నారు.

పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకూడా నేటినుంచే ఇక్కడ సమావేశమవుతుంది. వీరు ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తారు.

ప్రజాస్వామ్య ఫ్రంట్‌లోని ఇతర పార్టీలతో సర్దుబాట్లను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర యూనిట్‌లు తమ తమ జాబితాలను తీసుకుని యీ సమావేశానికి వచ్చినట్లు కావలసిందిగా ఆదేశాలు వెళ్ళాయి.

నిజానికి రాష్ట్ర జాబితాలు పూర్తి అయినాయి. కేంద్ర పార్లమెంటరీ బోర్డు వీటిని అఖిల భారత స్థాయిలో ఒకసారి పరిశీలించి అభ్యర్థుల జాబితాను ఖరారు చేయ వలసి ఉంటుంది. బహుశా అభ్యర్థుల జాబితాను నేటి 12వ తేదీ నాడు లేదా 13వ తేదీ నాడు విడుదల కావచ్చును అని ఒక పార్టీ ప్రతినిధి చెప్పారు.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో పార్టీ ప్రజలకు చేస్తున్న యితర హామీలు యింకా ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ప్రతి ఒక్కరికి పని చేసే హక్కు. ప్రాథమిక హక్కుగా రాజ్యాంగబద్ధత పరిగణింపబడుతుంది. హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధికై ప్రత్యేక చర్యలు అమలు చేయబడతాయి. జీతనాతాలు తీసుకునేవారికి న్యాయం సమకూర్చబడు తుంది. జనసంఘం స్వదేశీప్లానులోని కార్యక్రమాలు అమలు చేయబడతాయి.

ఈ స్వదేశీ ప్రణాళిక ప్రకారం విదేశీ పెట్టుబడులకు స్వస్తి చెప్పటం జరుగుతుంది. అంగ బలాన్ని అధికంగా వినియోగించి ప్రగతి కార్యక్రమాలు త్వరితం చేయబడతాయి. రక్షణ విధానంలో అణ్వాయుధం తయారీతో సాటు సరిక్రమములో ఎక్కువగా అణుశక్తిని వినియోగించడం జరుగుతుంది. అభివృద్ధికి కాకుండా వెయిన భర్తుమ నిర్బాధ్యత్వంగాతగ్గించి వేయటం జరుగుతుంది.

## ఒంగోలు నుంచి రంగా పోటీ

### సంస్థా కాంగ్రెసు మద్దతు

గుంటూరు, జనవరి 11 : గుంటూరు ఒంగోలు జిల్లాల సంస్థా కాంగ్రెసు కమిటీలు నిన్న పక్కన శ్రీ వి.సి. కేశవరావు అధ్యక్షతన సమావేశమై ఒంగోలునుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న శ్రీ ఎన్. జి. రంగాను, బందరు నుంచి లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్న శ్రీ మండలి వెంకటస్వామిని బలపరచాలని నిర్ణయించాయి.

శ్రీ ఎన్. జి. రంగా ఒంగోలునుంచి పోటీ చేయనుదానికి ఇష్టపడుతున్నట్లు, అటుతర్వాత తెలియవచ్చింది.

నిన్నటి సంయుక్త సమావేశం, నెల్లూరు కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీలు నంద్యాల, కావలి నియోజకవర్గాలకు సిఫార్సు చేసిన అభ్యర్థుల పేర్లను ఆమోదించింది. ఈ నియోజకవర్గాలు కొంత ఒంగోలు జిల్లాలో కూడా ఉన్నాయి. నంద్యాలనుంచి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, కావలినుంచి శ్రీ పి. దశరథ రామిరెడ్డి పేర్లను ఆ జిల్లా కమిటీలు సిఫార్సు చేశాయి.

ప్రగడ కోటయ్య వి.సి.కేశవరావు, కె. రామదాసులు ముగ్గురూ సభ్యులుగా నున్న ఒక కమిటీ ఏర్పాటు చేయబడ్డది. వీరు గుంటూరు నరసారావుపేట నియోజకవర్గాలలో పర్యటించి స్థానికుల అభిప్రాయాలను, పరిశీలించి పై రెండు నియోజకవర్గాలకు అభ్యర్థులను రాష్ట్ర కమిటీకి సిఫార్సు చేస్తారు. వీరు 13, 14 తేదీలలో యీ నియోజకవర్గాలు పర్యటిస్తారు.

## దేశ భవిష్యత్తు తెల్పివెనెవెన్నికలు

### కృష్ణాజిల్లా కొత్త కాంగ్రెసు కార్యకర్తల సభలో పిడతల రంగారెడ్డి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 11 : కృష్ణా జిల్లా కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసువారు సంయుక్తముగా ఏర్పాటు చేసిన జిల్లా కొత్త కాంగ్రెస్ కార్యకర్తల సభలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేబాల బుద్ధిరామయ్య శేష్ఠి నాయకులకు, మంత్రులకు స్వాగతం చెప్పి, బందరు పార్లమెంటుకు కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మేదూరి నాగేశ్వరరావుతోకూడా కార్యకర్తలకు పరిచయం చేశారు. ఎ. పి. పి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మండవ వెంకట కృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసు తరపున ఏడిపిడిగా శ్రీ సంజీవయ్యకు స్వాగత పత్రాలు సమర్పించారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడుతూ ఇలా అన్నారు :

రాబోవు ఎన్నికల యుద్ధంలో ప్రతి పక్షాలన్ని ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టాలన్న దేశంలో తప్ప, ప్రజా శ్రేయస్సు దేశాభివృద్ధి గురించిన ఇతర కార్యక్రమాలు లేకుండా అధికార దాహంతో ప్రవర్తిస్తున్నాయి.

కొత్త కాంగ్రెసుకు సిద్ధాంతం, ఆశయాలు కార్యక్రమం ఉంది. ఇతరవారు ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. ఇంకా ఎన్నో అమలు చేయాల్సి ఉన్నది. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. ఎక్కువ వ్యవధి లేదు. కార్యకర్త లంతా 15వ తేదీలోగా 21 ఏండ్లు నిండిన వారందరిని పోటర్లుగా చేర్చాలి. ఎన్నికల ప్రచారాన్ని గురించి జిల్లా కాంగ్రెసు తర్వాత నిర్ణయిస్తుంది.

లోగడ కంటే ఎక్కువగా ఎన్నికల విధానం గురించి ప్రజలలో ప్రచారం చేయాలి. ఈ రెండు మాసాలు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొత్త కాంగ్రెసుకు విజయం చేకూర్చాలి.

ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కాసు మండలి అధ్యక్షులు శ్రీ పీడికల రంగారెడ్డి ప్రారంభిస్తూ ఇలా అన్నారు: తూచాడుగ్రామ్యం మొత్తంమీద కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యాలయం ఒక్కటే ము

# సంస్థా కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల నిర్ణయం

## పార్లమెంటరీ బోర్డు సమీక్ష ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 11 : కొత్త కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో భాగస్వామి అయిన సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు తమ రాష్ట్ర విభాగాలు సిఫార్సుచేసిన పేరిట అభ్యర్థుల జాబితాలను పరిశీలించటం ప్రారంభించింది. ఈ పరిశీలన రెండు రోజులపాటు సాగుతుంది.

నేటి ఉదయం హర్యానా, పంజాబ్, అస్సాం, ఆంధ్రప్రదేశ్ పార్టీల అభ్యర్థుల జాబితాల అంశాలకు పార్లమెంటరీ బోర్డు ప్రాధాన్యత నిచ్చింది. ఆయారాష్ట్రాలలో ఎన్ని సీట్లలో పోటీ చేయాలో, ఎందరు అభ్యర్థులనూ నిల బెట్టాలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వివరించారు.

మైసూరు, బీహార్‌ల అభ్యర్థుల జాబితాపై నేటి సాయంత్రం సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పరిశీలన ప్రారంభిస్తుంది.

ప్రస్తుతం బోర్డు జరిపే సమావేశాలలో ఎన్నికల ప్రణాళికపై గూడా పరిశీలన జరుగుతుంది.

—:o:—

పారిస్, జనవరి 11: ఫ్రాన్సు తన బ్యాంకు నోటును ఏడు శాతం నుంచి ఆరున్నర శాతానికి తగ్గిస్తూ (కేవ ఒక ప్రకటన జారీ చేసింది.

## కొత్త కాంగ్రెసు అభ్యర్థులు

న్యూఢిల్లీ, జనవరి 11: నిన్న కూడా కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సుదీర్ఘంగా సమావేశమైంది. అభ్యర్థుల జాబితాలు పరిశీలించటం జరిగింది. ఇప్పటి వరకు 12, 13 తేదీలకు సంబంధించి అభ్యర్థుల జాబితాలు ఖరారు చేయటం జరుగుతుంది. అనుకుంటున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాలు అన్ని రాష్ట్రాలకు ఒకే సమయాన ప్రకటించగలరని కూడా భావిస్తున్నారు.

నిన్నటి సమావేశానికి శ్రీ జగజ్జీవనరామ్ అధ్యక్షత వహించారు. కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు.

## భోపాల్ నుంచి శంకరదయాళ్ శర్మ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 11 : లోక్‌సభకు భోపాల్ నుంచి కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్ దయాల్ శర్మ పోటీ చేస్తారు.

శ్రీ శర్మ లోగడ భోపాల్ ముఖ్యమంత్రిగానూ, మధ్యప్రదేశ్ మంత్రిగానూ కూడా పని చేశారు.

## భారతదేశ వాణిజ్యం: నేపాల్‌లో లైసెన్సు పద్ధతి అమలు

కాఠ్మండు, జనవరి 11: భారతదేశంతో చేసే వ్యాపారం విషయంలో నిన్నటినుంచి నేపాల్ ప్రభుత్వం లైసెన్సుపద్ధతిని ప్రవేశపెట్టింది.

లైసెన్సుల పద్ధతి ప్రకారం వ్యక్తిగత వినియోగానికై 5000 నేపాలీ రూపాయిల (3 00 భారత్ రూపాయలు) విలువగల సరుకులు తీసుకునిపోయే యాత్రికులకు సంబంధించి పర్మిట్‌గాని, దిగుమతి పర్మిట్‌గాని అవసరం వుండదు.

సరిహద్దు వ్యాపారం విషయంలో తలసరి సామానులకు, గుర్రం, గాడిద, సైకిలు, రిక్షాలపై తీసుకు వెళ్లే సరుకులకు గూడా పర్మిట్ అవసరం వుండదు.

## సరిహద్దు సమస్యలతో నక్సలైట్ల కొట్లాట

### ఒక నక్సలైట్ మృతి: బెంగాల్ సంఘటన

కలకత్తా, జనవరి 11 : నక్సలైటు అని చెప్పబడుతున్న 19 సంవత్సరాల వయస్సుగల యువకుడి శవం నిన్న 24 పరగణాల జిల్లాలోని బారసూర్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో రోడ్డు మీద పడి వుండగా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ యువకుడు బెంగాల్ ఆరోగ్య శాఖలో క్లర్కు అని తెలుస్తున్నది.

నిన్న ఉదయం ఆ ప్రాంతంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులతో నక్సలైట్లు కొట్లాటలు దిగినట్లు తెలుస్తున్నది. ఈ కొట్లాటలో బాంబులు, రాళ్లు విచ్చలవిడిగా వినియోగించారట.

నిన్న ఉదయం ఒక అస్పత్రిలో చికిత్స కోసరం కూడుకున్న వున్న వ్యక్తిపై యిద్దరు యువకులు పిస్టళ్లతో దాడి జరిపి అతడిపై కాల్పులు జరిపారు. ఆ వ్యక్తికి చేతిపైనను, తొడపైనను గాయాలు అయినవని తెలుస్తున్నది. 24 పరగణాల జిల్లాలోని ఉండం ప్రాంతంలో కొందరు దుండగులు బాంబులతో పటాకులపై దాడి జరిపి, కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, కొంత భాగాన్ని తగులబెట్టారనీ తెలుస్తున్నది.

## షేఖ్ అబ్దుల్లాను నిర్బంధించాలి

### సరిహద్దు గాంధీ

### మద్దతుదారు సంఘం సూచన

న్యూఢిల్లీ, జనవరి 11: షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో పెట్టి, ప్లెబిసైట్ ఫ్రంట్‌ను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వానికి అఖిల భారత సరిహద్దు గాంధి మద్దతుదార్ల సంఘం కార్యదర్శి డాక్టర్ దేశరాజుండి విజ్ఞప్తి చేశారు. వేర్పాటు ధోరణులను అరికట్టటానికి అవామీపార్టీ, కాశ్మీర్ జమైత్ ఇస్లామీవంటి పార్టీలను కూడా నిషేధించాలని కూడా శ్రీ భండి కోరారు.

షేక్ అబ్దుల్లాపైన, ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలపైన కాశ్మీర్ ప్రభుత్వం తీసుకొన్న చర్యను ఆమోదించినందుకు కేంద్రాన్ని ఆయన అభినందించారు. దీనిపల్ల వేర్పాటు దార్ల వీధోహార్యల పట్ల ప్రభుత్వం ఆప్రమత్తతతో ఉన్నట్లు బుజువయిం దన్నారు.

## అమెరికాచే 12 కొత్త అణు జలాంతర్గాముల నిర్మాణం

వాషింగ్టన్, జనవరి 11: సోవియెట్ యూనియన్ జలాంతర్గాముల బలాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా 12 అణు జలాంతర్గాములను నిర్మించడానికి అమెరికన్ పార్లమెంటుకు 75 కోట్ల డాలర్లు మంజూరు చేయడం జరిగింది.

# కొత్త కేంద్ర ప్రభుత్వపు పగతి విధానాలకు ప్రజాసమితి మద్దతు

## డా. చెన్నారెడ్డి ప్రకటన: కేంద్రంలో తిరిగి ఇందిరాగాంధీ ప్రధాని కాగలదని విశ్వాసం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, జనవరి 11 : లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికల తరువాత కేంద్రంలో ఏర్పడే ఏ ప్రభుత్వమైనా గైకొనే ప్రగతి చర్యలకు బద్ధగురుపని తెలంగాణా ప్రజాసమితి నిస్సంకోచంగా ఒక తీర్మానం చేసింది.

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టరు చెన్నారెడ్డి విలేకరులతో ప్రసంగిస్తూ తెలంగాణా ప్రజాసమితి ప్రధాన లక్ష్యం తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రాన్ని సంపాదించటమే నని అయితే కొత్త కేంద్ర ప్రభుత్వంచేసే ప్రగతి చర్యలకు ఒకవర్షంలో వెనకాడబోదనీ అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీకి ప్రజాసమితి ఎప్పుడు జేజేరుతూనే వుండటము ప్రకటించలేదని అయిన స్పష్టం కేంద్రంలో ఎన్నికల తరువాత కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీయే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరని తాను వ్యక్తిగతంగా విశ్వసిస్తున్నానని డాక్టరు రెడ్డి అన్నారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ తెలంగాణా ప్రాంతంలో గల 14 లోక్ సభ స్థానాలను ప్రజాసమితియే గెల్చుకొనగలదని తాము నమ్ముతున్నట్లు డాక్టరు చెన్నారెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి పంపే తీర్మానంలో తెలంగాణా వాదాన్ని బలపరిచే ఇతర రాజకీయ పార్టీలకు ఒక విజ్ఞప్తిచేస్తూ వేర్పాటువాదుల వోట్లను చీల్చగల అభ్యర్థులను నిలబెట్టవలదని విజ్ఞప్తి చేసింది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు ఏకైక ఆయుధమైన సమితిని బలపర్చవలసిందిగా కూడా తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేసింది. తెలంగాణా రాష్ట్ర సాధనకై బ్యాలెట్ పెట్టెల ద్వారా జరిగే యుద్ధంలో పాల్గొనటానికి తాము తమ రాజకీయ పక్షాలను విడనాడి అందరూ ప్రజాసమితిలో చేరాలని కూడా తీర్మానం కోరుతున్నది.

నిన్న ఏర్పాటు అయిన పోటీ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి, శ్రీ బద్రి విశాల్ పిట్టి (ఎం. ఎల్. ఎ.) గూడా లోగడ సమితి రాజీనామా చేసినా మళ్లీ ఎన్నికలు జరిగేటప్పుడు పక్షంగా మార్పాలని ఏకగ్రీవ తీర్మానం చేసిన సమితిలో ఉపాధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు. సమితిని రాజకీయ పార్టీగా మార్చేస్తే తమ ఎస్. ఎస్. పి. రాష్ట్ర విభాగం చేసిన తీర్మానం మేరకు తాము ప్రజాసమితినుండి తప్పుకోవలసి వుంటుందని శ్రీ పిట్టి, శ్రీ సత్యనారాయణ రెడ్డి ఉమ్మడిగా సమావేశ పత్రికలో ప్రకటించారని ఆయన వెల్లడించారు.

పోటీ ప్రజాసమితి ఏర్పాటు గురించి వ్యాఖ్యానించటానికి డాక్టర్ చెన్నారెడ్డి నిరాకరించారు. ఏ సందర్భమైనా ఏర్పాటు చేయకుండా తాము ఎలా అడ్డు పడగలమని ఆయన ప్రశ్నించారు.

## సామూహికంగా ధూమపాన విరమణ

లోంగ్నోర్, ఇంగ్లండ్, జనవరి 11: లోంగ్నోర్ గ్రామస్థులు నిన్నటినుంచి పొగత్రాగడం మానివేశారు.

పొగత్రాగడం విరమణ వారోత్సవ ప్రారంభంగా మేయర్ రిబ్బన్ కత్తిరించారు. స్థానిక బ్యాండు బృందం వాద్యాలాపన చేసింది. దర్బారులో గంటలు మోగించబడ్డాయి.

లోంగ్నోర్‌లోని పొగత్రాగేవారిలో 9 మంది మినహా మిగతా వారందరు ఒక వారం రోజుల పాటు పొగత్రాగడం మానివేస్తామని శపథం చేశారు. పొగత్రాగడం పూర్తిగా మాని వేయగలమని వారిలో చాలా మంది ఆశిస్తున్నామన్నారు.

పొగత్రాగడం వల్ల ఆరోగ్యానికికలిగే హానిపై గతవారం ముద్రించబడిన ప్రభుత్వ వార్తాపత్రికలో ఈ విషయం జరిగింది. లోంగ్నోర్ జనాభా సంఖ్య 440.

## ప్రతిష్టంభన

(ఎం. బి. తిరుమలరాయి)

కనపడే అవకాశం లేదు పోలే.

కమ్యూనిస్టులలో చీలికలు వచ్చి ఒకరి అంతం పురోకరు ఏగాడుపున్నంతవల్లకిందటి సారి తమకు ఒకే ఒక స్థానం వచ్చిందని, అట్టి పరిస్థితిని ప్రాయికగా చేసుకుని జీవం పెట్టడం కూడదని, సమతవాద కమ్యూనిస్టులు అంటున్నారు. స్థానం ఒకటే వచ్చినామెత్తం మీద తమకు వోట్లు చాలా వచ్చాయనివారి వాదం.

కొత్త కాంగ్రెసు కలిసి రాజీపోతే అతివాద కమ్యూనిస్టులలో సిద్ధం కుదురుకోవాలని మితవాద కమ్యూనిస్టు నాయకులలోందరు ఆలోచిస్తున్నారు. కలకత్తాలో అతివాదులసభలు ముగిశాయనుకో యిక తాము లూ ప్రయత్నం ప్రారంభించవచ్చునని వారు ఆశపడుతున్నారు.

ఉభయ కాంగ్రెస్‌లతోను పొత్తుల్లేమని చెప్పిన అతివాద కమ్యూనిస్టులు ఆంధ్రప్రదేశ్‌లో సమతవాద కమ్యూనిస్టులతో ఎంతవరకు కలసి రాగలరోచేది చూడదగిన ముచ్చటే అవుతుంది.

ఇక అతివాది కమ్యూనిస్టులతో ముఖ్యమంత్రి తాము మాట్లాడామని ఆ మాట్లాడిన నాయకులు తాము అందుకోసం వెళ్లలేదని కాకతాళీయంగా ముఖ్యమంత్రి ఆ ప్రస్తావనని తెచ్చారని, తాము పోలీసుల అత్యాచారాలను ముచ్చటిద్దామని వెళ్లామని అంటే తునాబొడ్డ అంటన్నారు.

ఇక సమైక్య ఆంధ్రప్రదేశ్‌నే కోరేకమ్యూనిస్టులు ప్రజాసమితిలో ఎంతవరకు చేతులు కలుపుతారో చేచి చూడవలసిందే. అంతవరకు విశాలాంధ్ర తమ జీవిత పరమావధిగా ఎలుగెత్తి చాటిన మితవాద కమ్యూనిస్టులు పీఠి పేట ఉపన్నిక ఫలితం తర్వాత ప్రత్యేకరాష్ట్ర నిర్మాణం పరిశీలించదగిన అంశమనే స్థితిలో పడిపోయి రు. అతివాదులు పీడన అతి రహస్యం.

ప్రత్యేక రాష్ట్రం కోరేవారు మూడు రకాలుగా విడిపడ్డారు.

ఒకవర్గం తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి క్రింద పని చేస్తున్నది. ఈ ప్రాంతంలో దీని ప్రచారం హెచ్చు. తర్వాత తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజాసమితి పూర్వ తాత్కాలిక అధ్యక్షులు, ప్రస్తుతం తెలంగాణా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీమతి సదాలక్ష్మి గారు, తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, నెనుకబడిన వర్గాలను ఉద్ధరిస్తామని, ప్రజా సమితి రాసిక, భూస్వామ్య సొత్తందారీ వర్గాల చేతుల్లో పడిందని, వాదిస్తున్నారు.

ఇదికాక మొన్నటి వరకు ప్రజాసమితిలో తలమునకలుగా పనిచేసిన సంయుక్త సోషలిస్టు నాయకులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి, శ్రీ బద్రి విశాల్‌పిట్టీ, అధ్యక్షుడు నిన్నటి పరోక్ష ప్రజాసమితి ఆవిర్భావించింది. వెనుక డాక్టర్ చెన్నారెడ్డితో తెగతెంపులు చేసుకొని, లూ మధ్యనే వారి నాయకత్వంలో అచంచల విశ్వాసాన్నివెల్లడించిన మరి కొందరు నాయకులు కూడా యిందులో ఉన్నారు. ఎవరు కలిసివచ్చినా, కలిసి రాకపోయినా ప్రజలు తమలోనే ఉన్నారని డాక్టర్ చెన్నారెడ్డి ఒకవంక చెబుతున్నారు. తమలోనే ఉన్నారని శ్రీ కొండా లక్ష్మణ్ కూడా చెబుతున్నారు.

రాజకీయ పక్షాల దాగుడుమూతలు ఇంకా పూర్తి కాలేదు. అభ్యర్థుల జాబితాల ప్రకటనలో కూడా వారిని చూసి వీరు వీరిని చూసి వారు జాబితాలు ప్రకటిద్దామనుకుంటున్నారు. నేను ఎవరికోసం ఆగను, మా జాబితా ముందుగానే ప్రకటిస్తాను అని కొత్త కాంగ్రెసు పక్షాన చెప్పిన ముఖ్యమంత్రి మొత్తం స్థానాలలో మూడవ సంతు యింకా ఆలోచనల పుట్టలోనే ఉంటారు.

# యు.పి.లో 40 సీటుకు సంస్థా కాంగ్రెసు పోటీ

## శ్రీమతి గాంధిపై త్రిపక్ష కూటమి అభ్యర్థి పోటీ: శ్రీ ఎన్. డి శర్మ ప్రకటన

వారణాసి, జనవరి 11 : మధ్యంతర ఎన్నికలలో ఉత్తరప్రదేశ్‌లో సంస్థా కాంగ్రెసు 40 లోక్‌సభ స్థానాలలో పోటీ చేస్తున్నది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామ్‌లాల్ యాదవ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రతిపక్షాల ఐక్య సంఘటన, మన పార్టీ 45 లోను 20 స్థానాలకు పోటీ చేయడానికి ఇదివరకే ఆమోదించినదని చెప్పారు.

శ్రీ సి. బి. గుప్తా అభ్యర్థిత్వం విషయాన దని విలేకరులు ప్రశ్నించగా, త్రిపక్ష కూటమి చర్చలలో ఇంతవరకు శ్రీ గుప్తా పేరు ప్రస్తావనకు రాలేదని, తన అభ్యర్థిత్వం విషయమై భిన్నాభిప్రాయాలు కలవని శ్రీ శర్మ తెలిపారు.

శ్రీమతి ఇందిరాగాంధిపై పోటీ తప్పదని, ఆమెపై పోటీ చేయడానికి శ్రీ చరణ్‌సింగ్ (బి. కె. డి.) లేదా శ్రీ రాజ్ నారాయణ్ (ఎస్. ఎస్. పి.) పేర్లు చర్చకు వచ్చినవని ఆయన తెలిపారు.

శ్రీమతి గాంధి ఎన్నికల వ్యూహం ఇంకా తమకు స్పష్టం కాలేదని ఆమె ఉత్తర ప్రదేశ్‌లో రెండు నియోజకవర్గాలనుంచి, హర్యానాలోగాని, హిమాచల ప్రదేశ్‌లోగాని ఒక నియోజకవర్గంనుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నదని ఆయన చెప్పారు.

బి.కె.డి.లో ఎన్నికల సర్దుబాట్ల విషయం ఏమైనదని ప్రశ్నించగా ఇది తాంత్రంగా జరుగకపోవచ్చునని, కాని బి. కె. డి. కి కొన్ని సీట్లు వదిలిపెట్టగలమని, మరి కొన్నిచోట్ల సర్దుబాట్లకు రాగలమని శ్రీశర్మ పేర్కొన్నారు.

### ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ఊరిలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్ర వారపత్రిక మరియు భారతి పత్రికకు వారి స్థానం భర్తీకై ఏజెంటులు కావలెను.

| ఊరు | | జిల్లా |
|---|---|---|
| తేనాలి | — | గుంటూరు |
| పేటపాలెం | — | " |

సెక్రటరీ, ఆంధ్రపత్రిక.

# ఆకాశవాణి

విజయవాడలో వార్తలు: ఉ. 7.00 మ.1.50.సా.7.00ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00, 10.30.

## బుధవారం, జనవరి 13

### హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ:—4.30 నాదస్వరం 6.00 కార్యక్రమ వివరణ 6.05వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 శ్రుతి పటనం 7.15 సంగీతం పాటలు 7.40 హిందూస్థానీ సంగీతం 8.30 చిత్రసంగీతం. మ.—12.05 చిత్రసీమ 12.30 కార్మిక కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ 2.00 మల్లేశ్వరి సంక్షిప్త చిత్రం

సా:—5.30 విజయవాడ వరి 6.30 గ్రామసీమలు 7.15 గ్రామ పురోభివృద్ధి 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 జానపద గేయాలు 8.30 డి. సీతాలక్ష్మి 9.15 ప్రసంగం 9.45జానపదాలు 10.00 గోష్ఠి 10.35 జనగణమన.

### హైదరాబాద్-బి

కడప 333.3 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు

సా: 5.55 నుండి రా: 10.35 వరకు

217.4 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 ఆజామ్ హాస్పిటల్ 7.45 చిత్రసీమ 8.15 హిందూస్థానీ సంగీతం 8.30 లలితసంగీతం 8.45 ఫిల్మ్ సంగీతం.

మ:—2.00 చిత్రపట్ సే 2.20 వేణువు 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 వేణువు.

సా:—5.30 కదంబ కార్యక్రమము 6.00 కర్నాటక సంగీతం 6.45 చిత్రసీమ 7.15 చర్చ 7.30ఫిల్మ్ సంగీతం 9.00చిత్రపట్ సీ 10.30 జనగణమన.

### విజయవాడ

357.1 మీటర్లు

ఉ:—4.30 నాదస్వరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్ వరి 8.30 హైదరాబాద్ వరి

మ:—11.45 చిత్రతరంగిణి 12.00 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 పసిడి పంటలు 2.01 బజీ గులాం అలీఖాన్.

సా:—5.30 ముప్పవరపుపద్మావతి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలితసంగీతం 6.30 జానపదగేయాలు 6.45 వెలుగుబాట 7.15 వెలుగుబాట 7. 45 యువభారతి 8.30 వార్తా వాహిని9.15 కవితాంజలి9.45 లలితసంగీతం 10.00 గోష్ఠి కార్యక్రమము 10.35 జనగణమన.

### మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.45 సంగీతామృతం 7.3 కె. ఆర్. లక్ష్మి 8.45 చిత్రగానం 9.15 గీతమంజరి 9.30 వయోలిన్ 10.00జి. పి. ఎస్. కృష్ణ 10.30 మధురగీతం

మ:11.55 [illegible] 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా:—5.30 కార్మికుల కార్యక్రమము 6.15 కారు కథలు వివరణ 6.30 వాద్యసంగీతం 6.45 గాత్రగానం 8.30 టి. ఎస్. పాండురంగజీ 8.45 వాద్యసంగీతం 8.55 [illegible] 9.30 నేయర్ విరుప్పం [illegible].00 జనగణమన.

# కొత్త కాంగ్రెసు షరతులు: యు.పి., పి.ఎస్.పి తిరస్కృతి

## లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో ఇతరులతో పొత్తులేకుండానే పోటీ చేయాలని నిర్ణయం

లక్నో, జనవరి 11: ఎన్నికల పొత్తుకోసం కొత్త కాంగ్రెసు కేంద్ర నాయకులు పెట్టిన షరతులను ప్రజాసోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డుల సంయుక్త సమావేశం నిన్న తిరస్కరించింది. లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో సొంతంగా పోటీ చేయాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది. ప్రజాసోషలిస్టు పార్టీ 1967 సార్వత్రిక ఎన్నికలలో యు. పి. నుంచి 27 లోక్‌సభ స్థానాలకు పోటీ చేసింది. అయితే కొత్త కాంగ్రెసు నాయకుల రాష్ట్ర పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శితో సంప్రతింపులు జరిపినప్పుడు పి. ఎస్. పి. కి రెండు స్థానాలను మాత్రమే ఇవ్వజూపారు.

పి. ఎస్. పి. రాష్ట్ర పార్లమెంటరీబోర్డు ప్రధాన కార్యదర్శి శ్రీ రజ్వంత్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ అభ్యర్థులను నిలబెట్టడానికి వీలయిన 21 లోక్‌సభ నియోజకవర్గాలను సంయుక్త సమావేశంలో ఎన్నిక చేయడం జరిగిందన్నారు.

## మైసూరులో 12 సీటుకు పి. ఎస్. పి పోటీ

బెంగుళూరు, జనవరి 11: రాష్ట్రంలోని 27 లోక్‌సభా నియోజక వర్గాలలోని 12 స్థానాలకు పోటీ పెట్టాలని కర్ణాటక ప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం గత రాత్రి తీర్మానించింది.

రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ శివప్ప విలేకరులతో మాట్లాడుతూ మండ్యా సహా నాలుగు నియోజక వర్గాలలో (రద్దయిన లోక్‌సభకు ఈ నియోజక వర్గం నుంచి పి. ఎస్. పి. ఎన్నికయింది.) తమ అభ్యర్థులను నిలబెట్టడం జరుగుతుందని చెప్పారు.

కార్యవర్గం సమావేశానికి పార్టీ నాయకులు శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ కె. ఆర్. కరాంతోటు, పార్టీ ఎం. ఎల్. ఏ.లు, జిల్లా సంఘాల ప్రతినిధులుకూడా హాజరయ్యారు.

ఆర్. పి. ఇ., జపాన్‌పక్షంవంటి ఏకమనస్కమయిన పార్టీలతో సర్దుబాట్లు చేసుకునే అవకాశం వున్నదని శ్రీ శివప్ప అన్నారు.

కాంగ్రెసు నాయకులతో ఉన్నత స్థాయిలో ఇంతవరకు చర్చలు జరుగలేదని, దిగువ స్థాయిలోనే జరిగాయని, ఆయనన్నారు. పి. ఎస్. పి. నియోజక వర్గాలలో సంస్థా కాంగ్రెస్ కపటక అభ్యర్థులను నిలబెట్టక పోయినట్లయితే వోట్లు చీలిక జరగకుండా వారు చేసే కృషిని తాము హర్షించగలమని శ్రీ సుబ్బాగోపాలరెడ్డి అన్నారు. మైసూరు నుంచి లోక్‌సభకు పోటీ చేసేందుకు శ్రీ కారంత్‌ను ఏ నియోజక వర్గాన్ని కేటాయించడానికయినా తాము సిద్ధమేనని శ్రీ శివప్ప, శ్రీ సోమంతరెడ్డి చెప్పారు.

## పంజాబ్‌లో 32 ఉద్యోగుల అరెస్టు

### మంగళవారం నుండి జరిగే సమ్మెదృష్ట్యా నిర్బంధచర్య

చండీఘడ్, జనవరి 11: మంగళవారంనుండి రెండు రోజుల సమ్మెను జరుప గలమని ప్రకటించిన పంజాబ్ రెవిన్యూ తరగతి ఉద్యోగ సమాఖ్యకు చెందిన 322 మంది ప్రముఖులను నిన్నటివరకు పంజాబ్‌లోని వివిధ ప్రాంతాలలో అరెస్టు చేశారు.

మొత్తంవరకు 140 మందిని అరెస్టు చేశారు. సమ్మె తేదీని ఈ నెల 20 నుండి 12 కు మార్చుతూ సమాఖ్య ప్రకటించటంతో మొన్న రాత్రి పోలీసులు మరి కొందరిని అరెస్టు చేశారు.

1 లక్ష 80 వేల మందికి ప్రాతినిధ్యం వహించుతున్నట్లు ఈ సమాఖ్య చెబుతున్నది. తాము జరిపే సమ్మెలో రోడ్డు రవాణా సంస్థ వారు, పురపాలక సంస్థల వుద్యోగులూ, విశ్వవిద్యాలయాల వుద్యోగులూ చేరగలరని వీరు పేర్కొంటున్నారు.

ఇది ఇలా వుండగా పంజాబు ప్రభుత్వ ప్రతినిధి నిన్న విలేకరులతో ప్రసంగిస్తూ శాంతి భద్రతలను కాపాడటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదనీ, దౌర్జన్యాలను అణచివేయగలదనీ స్పష్టం చేశారు.

## మంత్రి శ్రీ వెంగళరావు

హైదరాబాద్, జనవరి 11: అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు జనవరి 17 న ఖమ్మంకు బయలుదేరి వెడతారు. పెనుబల్లి, ఎర్రుపాలెం, అన్నపరెడ్డి పల్లి, జగన్నాథపురం, ముల్కపల్లి, పాల్వంచ, కరకగూడెంలను జనవరి 18 న సందర్శిస్తారు.

అశ్వారావుపురం, గొందిగూడెం, నెల్లిపాక, బూర్గంపాడు, భద్రాచలంలో 19 న పర్యటిస్తారు. దొమ్మగూడెం, సత్యనారాయణపురం వెంకటాపురంలో 20 న పర్యటిస్తారు. జనవరి 21 రాత్రికి ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

విశిష్టమైన విడిభాగాలను తమ 1000 షాపులద్వారా అమ్ముతూ- అరిగిపోయిన ఆటో విడిభాగాలను రీకండిషన్ చేస్తారు



భారతదేశంలో ఒకటి చేసి రెండు లక్షల స్వంతదారులైన 33% లోర్డు రవాణాదారులకు అరిగిపోయిన విడిభాగంవల్ల అక్కు తిరగకుండా నుండటంతో లాభదాయకం సక్రమమే పొందుతారని ఎక్కడరుడి మా అనుభవంలో మేము గ్రహించాము. అందుచేత మేము మీకు విస్తృతమైన సర్వీసు సౌకర్యాలు కలిగించడానికి అనేక విధాలుగా అభివృద్ధి పొందినా ఇంకా అరిగిపోయిన విడిభాగాలను రీకండిషన్ కూడా చేస్తూనేవున్నాము.

టివియస్‌వారి ముఖ్య ఆశయము మీ అవసరాల కన్నిటికీ పూర్తి సర్వీసు, సహకారానికి హామీకూటయే. నేడు మేము మీకు నచ్చిన బాసిల్‌లను అలంకరించేయడమేగాక వాటిని వాయిదాల పద్ధతిని కొనుక్కోడానికి సొమ్ము, సహకారము కూడా ఏర్పాటు చేస్తాము. వాడి నిర్మాణానికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము. సర్వీసింగ్ రిపేరీలు చేస్తాము, బైడు రీడ్రెడింగ్ ఇంజను రీకండిషనింగుకూడా చేస్తాము. మా 1000 షాపులద్వారా విశిష్టమైన విడిభాగాలను అమ్ముతాము. మీ లక్షకు ఇన్సూరెన్స్ సౌకర్యముకూడా కలిగించగలము.

టివియస్‌లో మేము మీ నిర్వహణ ఖర్చులు తగ్గించి లాభాలను అభివృద్ధి చేయడానికి సహకరిస్తాము.

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై

TVS మీరు టివియస్‌ను విశ్వసించగలరు

TVS-6087

## గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. పుష్య బహుళ పాడ్యమి

1971 సం. జనవరి 12 మంగళవారం

మంగళ: బహుళ పాడ్యమి: రా. 8.13, పుష్యమి 24.00 వర్జ్యం: ప. 3 21 మొదలు 5.05 వరకు

1971 సం. జనవరి 13 బుధవారం. బుధ: బ. విదియ: రా 10.05 పుష్యమి: ఉ. 8.45, వర్జ్యం: ఉ. 10.55 మొదలు 12.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరమర యప్రియము తన మనంబునకగిన దా
నొరులకు నవి సేయుటయిది
పరాయణము పరమ ధర్మపథములు జెల్లన్
(మహాభారతము)

శ్రీసాధారణనామ సం. పుష్య, బహుళ పాడ్యమి
మంగళవారం

## కామన్వెల్తు

—:o:—

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ కెనడా ప్రధాని పియరీ ట్రూడో సింగపూర్‌లో జరగే కామన్వెల్తు ప్రధానుల సభకు వెడుతూ భారతదేశం నందర్శిస్తున్నారు. వారి రెండు దేశాలున్నూ భారత దేశానికి ఏహాయం చేస్తూ ఉన్నాయి అయితే ఈ సహాయమును కామన్వెల్తు దేశాల మధ్య ఉండే ఇతర సమస్యలకు ఆ దేశాలు ముడిపెట్టడంలేదు. ఒకప్పుడు భారత దేశం విదేశీ ఋణం తీర్మానిస్తుంటే కొంత ఇరుకున పడ్డప్పుడు అప్పులు బ్రిటన్ చేసిన న్నామాట సహాయాన్ని, ఇతర సహాయాన్ని ఎప్పుడూ కొదవ లేదు. ఇటువంటి సహాయాలు కామన్వెల్తు దేశాలమధ్య లక్షలు జరుగుతూ ఉంటాయి. అందుకు అంతా సంతోషిస్తున్నారు. కొన్ని సందర్భాలలో కామన్వెల్తు దేశాలమధ్య చిల్లర వివాదాలు కూడా సంభవిస్తూ ఉంటాయి ఐరోపా సమిష్టి విపణిలో చేరేందుకు బ్రిటన్ చేస్తున్న ప్రయత్నం విషయంలో, పశ్చిమ ఆఫ్రికా కు సైమన్ టేన్ ఒప్పందం క్రింద బ్రిటిష్ ఆయుధాల సరఫరా సమస్య విషయంలో వస్తున్న వివాదాలను ఈ కోవలో చేర్చవచ్చు. అదే విధంగా రొడీషియా వ్యవహారం అన్నది ఇంకొకటిఉంది ఇప్పుడు సింగపూర్ మహా ముందలో ఒకానొక దీవిలో అగ్లోలా మెరిసిన కమూనికేషన్ల కేంద్ర స్థానం సంగతి కూడా ఎట్టిదగ్గరా రూపు దాలుస్తున్నది.

ఇటువంటి సందర్భాలు లోన్నే ఉండటంవల్ల బ్రిటిష్ ప్రధాని ఒక స్వతంత్ర రాజ్యంగా బ్రిటన్‌కు తగిన నిర్ణయాలు తాను చేసుకునే హక్కు ఉన్నదని గుర్తించాలని, ఇతర కామన్వెల్తు దేశాల సమయంలో తమ వైఖరి అట్టిదిగానే ఉంటున్నదని చెబుతున్నారు. కొన్ని కొన్ని సమస్యలు ఉన్నాయంటే అవి ఆయా జాతుల మాత్రివరిధులను దాటి అంతర్జాతీయమైన సమస్యలుగా పరిణమిస్తూ ఉండటం ఉంది ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు కార్యకారిణియైన పద్ధతి ఏమో ఆలోచించుకోగలిగి, అందరికీ మోదయోగ్యమైన పద్ధతిని నాధించగలగడంలో నయనీతవేత్తృత్వం అంతా ఉంటుంది.

ఇటువంటి కొన్ని సమస్యలు వచ్చినప్పుడు కొన్ని సందర్భాలు తెలియు జేసింది.

లగా సమయాలు రాజాలు గ్రేట్ బ్రిటన్ చెప్పకూడా గోప కిస్తుంది సమస్యలు భిన్నం అయినప్పటికీ ఇబ్బంది అభిప్రాయాన్ని వ్యక్తం చేసేంతి వరకు ఆ ఉద్దేశంలో కొదవ, కొంద పోతూ ఉండటం కూడా సంభవమే కాని ఈ మధ్య కామన్వెల్తు తక్కిన కొన్ని ఇటీవల చెప్పబడుతున్న కామన్వెల్తుల వంటిది కాదు. ఇచ్చట ఒకరికి ఆధిక్యము, ఒకరికి ఆధీనము లేకపోవడమూ అన్న జేశ దు — ఇంకా అంతా సమానులే. ఆ సమానస్థాయిలో చిక్కు మన్యలను గురించి ఆలోచించుకొని వానిని పరిష్కరించడమో ఆలోచించి తగు కార్యకారిమార్గాన్ని నాధించ గలిగి నప్పుడు, ఈ రకమైన కామన్వెల్తు ఇన్ని వైశిష్ట్యము మరింత భాసిస్తుంది

—:o:—

## సముద్రతీరంలో చేపల వేట

### బొంబాయి సంస్థకు కౌలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: ది న్యూ ఇండియా ఫిషరీస్ లిమిటెడ్ బొంబాయివారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సముద్రతీరం కవులు విషయంలో ఒప్పందం కుదిరింది. మత్స్యశాఖ కార్యాలయంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. నెలకు పదివేల రూపాయల కవులుకు సముద్రతీరాన్ని పై కంపెనీకి చేసలు పట్టుకోవడానికి యిచ్చారు. ఇది మూడు సంవత్సరాల కవులు.

రాష్ట్రప్రభుత్వం తరపున మత్స్యశాఖ డైరెక్టరు శ్రీ బాలసుబ్రహ్మణ్యం, బొంబాయి కంపెనీ తరపున చీఫ్ ఎగ్జిక్యూటివ్ కర్నల్ ఎం. ఘోషలు ఒప్పందంపై సంతకాలు చేశారు. మత్స్యశాఖ మంత్రి శ్రీ అప్పల నాయుడు, వాణిజ్యమంత్రి శ్రీ అంకినీడు ప్రసాదరావు, వ్యవసాయ కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. పాయ్ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి శ్రీ అనిల్ డే, ఆంతరంగిక వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఇ.వి. రామరెడ్డిలు సంతకాల సందర్భంలో హాజరయినారు.

సంస్థవారికి విశాఖపట్నంలో 20 టన్నుల దను ప్లాంటు, 50 టన్నుల సరుకు నిల్వ చేయడానికి వసతి, 150 టన్నుల శీతలనిల్వకు సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమకూరుస్తుంది.

కవులు ప్రారంభమైన ఆరు నెలలలోగా లోతు సముద్రంలో చేసలు పట్టడానికి ఉపయోగించే రెండు నావలను కంపెనీవారు ఏర్పాటుచేస్తారు. చేపల పట్టి ఎగుమతి చేసే సంస్థ దేశంలో అది ఒక్కటే. జపాను పరిశ్రమతో సహకారం గల పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అది. 20 లక్షల రూపాయల మూలధనం ఉంది.

కోట్లాది రూపాయల చేపలను ఈ సంస్థ ఎగుమతి చేసి ఉంది. కొచ్చిన్, పిరవెల్ స్థావరాలుగా సముద్రం లోతు ప్రాంతంలో చేసలు పట్టడానికి వచ్చే నావలు ఆ సంస్థకు ఉన్నాయి.

విజయనగరం, కాకినాడలలోకూడా తమ సంస్థల ప్రారంభించవలసిందిగా ప్రముఖ చేపల ఎగుమతి వ్యాపారులను ప్రభుత్వం కోరుతున్నది.

—:o:—

## కాశ్మీర్‌లో మరో 2 మంది అరెస్టు

శ్రీనగర్, జనవరి 11: నేరనిరోధక చట్టం క్రింద నిన్నటివరకే 22 మందిని అరెస్టు చేయడంతో నిన్నటివరకు మొత్తం అరెస్టయిన ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తల సంఖ్య 372 అయింది.

కాశ్మీర్ డివిజనల్ కమిషనర్ సంహాద్ అహ్మద్ సంహాద్ భారతి పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీనగర్‌లో మొన్న పట్టణం అంతటా ప్రదర్శనలు, సంఘర్షణలు జరిగాయనీ, 20 మంది తీవ్రంగా గాయపడ్డారనీ పాకిస్తాన్ రేడియో చేసిన ప్రకటనను ఖండించారు. పాకిస్తాన్ ప్రచారం ఎంతమాత్రం నిజం కాదన్నారు.

చేలాది మందిని అరెస్టు చేశారన్న ప్లెబిసైట్ ఫ్రంట్ వాదనను కూడా శ్రీ భారతి ఖండించారు.

కాశ్మీర్ అంతటా ప్రశాంతంగానే ఉన్నదని ఆయన చెప్పారు.

## శ్రీ నేమాని జగన్నాథరావు పదవీకాలం పొడిగింపు

హైదరాబాదు:— యోగానవాలో శిక్షణ ఇచ్చే శ్రీ నేమాని జగన్నాథరావు పదవీ కాలాన్ని జనవరి నుంచి ఆరు నెలలపాటు ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి వారు పొడిగించారు. శ్రీ రావు పదవీ కాలాన్ని పొడిగించడం ఇది మూడవసారి. తాను ఇంత వరకు 400 మంది బాల బాలికలకు యోగాసనాలలో శిక్షణ ఇచ్చానని, ఒక విద్యార్థికి శిక్షణ ఇవ్వడానికి మూడు నెలలు పడుతుందని శ్రీ రావు చెప్పారు.

బాసిలియా, జనవరి 11: గెరిల్లాల అపహరించిన స్విస్ రాయబారి జీన్‌నిబుచర్‌ను విడిచిపెడితే తాము 70 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయగలమని బ్రెజిల్ ప్రభుత్వం 8 రాత్రి ఒక ప్రకటనలో తెలియజేసింది.

# ప్రతిపక్షనిరాధిపత్యానికి రాజ్యాంగం సవరణ

## బహిరంగసభలో డి. సంజీవయ్య ఉద్ఘాటన

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి)

బందరు, జనవరి 11: దేశ ప్రగతిని నిరోధించే రాజ్యాంగ చట్టాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చటం అవసరం అని ఆంధ్రుల్లనే ప్రజల అవసరాలకు తెలుపకుచేందుకు శ్రీమతి ఇందిరాగాంధి ఇప్పుడు ఎన్నికలు ప్రకటించింది కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సాయంత్రం ఇక్కడ మున్సిపల్ పార్కులో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

ఈ సభకు శాసన మండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభుత్వంలో శ్రీ చావల బ్రహ్మానందరావు స్వాగతం పలికారు. స్వర్ణోత్సవ కమిటీ ఆంధ్ర ఆర్. టి. సి. జనరల్ వర్కర్సు యూనియన్ తరపున శ్రీ పోదాబత్తుల నాగేశ్వరరావు శ్రీ సంజీవయ్యకు స్వాగతపత్రం సమర్పించారు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ వర్కర్సు యూనియన్ తరపున మరొక సన్మానపత్రం సమర్పించబడింది. శ్రీయుతులు జ్ఞానానందకవి, ఏకాంబరం, కృపానిధి గారలు ఆశీర్వచన పద్యాలు సమర్పించారు.

### రంగారెడ్డి ప్రసంగం

శ్రీ పిడతల రంగారెడ్డి తమ ప్రసంగంలో గత ఎన్నికలలో అనేక ప్రభుత్వాలు కూలిపోయాయి. దీనివల్ల ప్రజల కోరికలకు తగినట్లుగా రాజ్యాంగం జరగాలని చరిత్ర మనకు నేర్పిన గుణపాఠం. ఈ గుణపాఠం నేర్చుకొని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రజల దగ్గరకు వచ్చింది. దేశంలో కొందరు నాయకులు ఈ గుణపాఠాన్ని ఇంకా నేర్చుకోలేదు. కోట్యేరుల రాజ్యం సాగాలో, నక్సలైట్ల రక్తపాతం కావాలనాలో లేక పేద ప్రజల ప్రజారాజ్యం వర్ధిల్లాలో ఈ ఎన్నికలు నిర్ణయం చేస్తాయన్నారు.

### సంజీవయ్య

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో పుట్టింటి పెరిగింది రాయలసీమలో, రాజకీయ వ్యవహారం చేస్తున్నది అఖిలభారత స్థాయిలో, సమ్మేళనం జరుగుతున్నది కోస్తా జిల్లాలో, దేశంలో కొన్ని కులాలకు చెందినవారు సాంఘికంగా, ఆర్థికంగా, విద్యావిషయంగా వెనకపడివున్నారు. వారు కూడా ఈ మూడు రంగాలలో ముందుకు రావాలి అని భారత ప్రభుత్వం కోరుతోంది. రాజ్యాంగ చట్టంలోనే వారికి ప్రత్యేక సౌకర్యాలు కలుగజేశారు. ఆ ప్రకారం కొన్ని జరుగుతున్నాయి. ఇంకా జరుగవలసి వుంది. దానికి ఎన్నో సమావేశాలు జరుగుతున్నాయి.

శ్రీమతి ఇందిరాగాంధి ఒక్క విషయం గురించింది' స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చి 20 సంవత్సరాలయినా ఇంకా దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం వుంటున్నాయి. వాటిని పరిష్కరించటానికి ఆమె ఆలోచన చేస్తోంది. కాని ఆ ఆలోచనలు భిన్నంగా వేరే ఆలోచనలు చేసేవారు కూడా వున్నారు. బ్యాంకులు జాతీయం చేయకుండా ప్రయత్నాలు జరిగాయి. విప్లవాత్మక మార్పులకు విరోధంగా వుండేవారు కాంగ్రెసులోనుండి బయటికి వెళ్లారు. అది దేశానికి మంచే చేసింది. సుప్రీం కోర్టులు మండి, ప్రజలకు వ్యతిరేకంగా వున్న శక్తులు మండి దేశాన్ని ముందుకు పోనీయకుండా చేస్తున్నాయి. రాజ్యాంగాన్ని కూడా సవరించవలసిన అవసరం వుంది. ఎటువంటి అవసరాలున్నాయో ప్రజలందరికి తెలుసుకోవాలనే శ్రీమతి గాంధి ప్రజల వద్దకువచ్చింది. ఆమె తండ్రిని మించిన కూతురు. ఆయనకున్న ధైర్య సాహసాలు బల వ్యక్తి. అనేక విధాలుగా ఆలోచించేరు ఆయన ఆమె ఒక పుంగవిని నమ్మితే ఫలితం విస్మైనా దాన్ని సాధించడానికి ఏదైనా ధైర్యంగా చేస్తుంది. ఇందిరాగాంధి సైకి పోతుంటే మొరార్జీ దేశాయి, నిజలింగప్ప గారలకు అసూయ పుట్టింది. ఆమె మహాశక్తి. నూతన సమాజాన్ని నిర్మించాలని ఆమె కృషి చేస్తున్నది.

ప్రజలు ఎటువంటి వారైతే అటువంటి రాజ్యం వస్తుంది. ఇందిరా గాంధి మళ్లీ ప్రధాని అయితే మంచి రాజ్యం వస్తుంది.

ఎవరు పరిపాలన చేయగలరు. ఒక్కరు చేయలేరని వాలుగు పార్టీల కలికాలు. స్వతంత్ర పార్టీ. అది ఎటువంటి పార్టీ. అభివృద్ధి అక్కరలేదనే పార్టీ. విద్యాలయాలు ఎక్కువ కావక్కర లేదనే పార్టీ. కాలువలు ఎక్కువగా త్రవ్వకూడదు అనే పార్టీ. ఎస్. వి. డి. ప్రభుత్వాలు లాభం లేదు.

కార్మికులకు బోనస్ చట్టం చేశాము. పెన్షన్ చట్టం పార్లమెంటులో ప్రవేశపెట్టాము. ఒక కార్మికుడు పనిచేస్తూ చేస్తూ పోతే వెంటనే వెయ్యి రూపాయలు ఇన్సూరెన్సు వస్తుంది. నెలకు 45 నుండి 150 వరకు పెన్షన్ వస్తుంది. ఎల్లకాలం కార్మికులుగా వుండాలా లేక కార్మికులకు కూడా పేర్లు వుండి, వారు కూడా డైరెక్టర్లుగా వుండి పరిశ్రమలను నిర్వహించటమా అనేది ప్రభుత్వ ఆలోచనలో వుంది.

పంజాబ్‌లో అటువంటిది జరుగుతోంది. పేర్లతో సంబంధం లేకుండా కార్మికుల ప్రతినిధి డైరెక్టర్ల బోర్డులో వుండాలనేది ప్రభుత్వం విత్తయించింది. ఇండస్ట్రియల్ రిలేషన్సు కమిషన్ నియమించే చట్టం తీసుకురావాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇన్నీ ఎన్నికలు అయిన తరువాత జరిగే పనులు. అందుకు శ్రీమతి ఇందిరా గాంధిని బలపర్చండి.

నోబుల్ కళాశాల విద్యార్థుల తరపున కుభాకాంక్షలు ప్రత్యేక సంచికకు శ్రీ అవగాని భగవంతరావు ఆవిష్కరించారు.

## ఆంధ్రలో ప్రతిపక్షాల పొత్తు

### శ్రీ ఎస్. ఎస్. వ్యాసరావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: విభిన్న వైరుధ్య సిద్ధాంతాలు కలిగినవారు సామరస్య పూర్వకమైన కూటమిగా ఏర్పడలేరని ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి. కృష్ణారావు నాలుగు ప్రతిపక్ష పార్టీల పొత్తుపై వ్యాఖ్యానిస్తూ నేడిక్కడ చెప్పారు.

శ్రీ కృష్ణారావు నేడొక ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

మహత్తర కూటమి అంతరించింది. సిండికేట్ నాయకత్వాన ఏర్పడిన త్రివిధ కూటమిలో చేరడానికి స్వతంత్రపార్టీ ఇప్పుడు నిశ్చయించింది.

రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లోకూడ సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం, ఎస్. ఎస్. పి. లతో సర్దుబాట్లు చేసుకుని మొత్తం 41 లోక్‌సభ స్థానాలకు సంయుక్తంగా పోటీ చేయాలని లోగడ భావించింది.

సంస్థా కాంగ్రెసు నాయకత్వాన ఏర్పడిన నాలుగు పార్టీల కూటమి గట్టిపడగనేనది. సంస్థా కాంగ్రెసు, కాంగ్రెసుపార్టీ ప్రకటిత సూత్రాలైన సామ్యవాద, లౌకిక సిద్ధాంతాలకు పూర్తిగా వ్యతిరేకి అని చెప్పింది. అయినా ఇంకా తానే నిజమైన కాంగ్రెసునంటూ చాటుకుంటున్నది.

ఇప్పుడు పొత్తు కలిసిన నాలుగు పార్టీలకు సమష్టి సిద్ధాంతం ఉంటే చేద్దేలు పార్టీలుగా ఉండవలసిన అగత్యం లేదు.

జనసంఘం లౌకికతత్వం గల పార్టీ కాదు. స్వతంత్రపార్టీకి సామ్యవాదం లేదు. ఇక ఎస్. ఎస్. పి. లో కొద్దిమంది కోటీశ్వరులతోపాటు రకరకాల పార్టీల నుంచి కాందిశీకులున్నారు. వచ్చిన వారున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధిని ప్రభుపుటించాలన్న ఏకైక కార్యక్రమంతో అవకాశవాదంతో కూడిన ఇలాంటి రాజకీయ పొత్తులు ఒక్కటి మోసపుచ్చలేవు.

మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూల నాయకత్వాన మహత్తర జాతీయ సంస్థ రూపొందించిన సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక విధానాలకు అధికార కాంగ్రెసు కట్టుబడి ఉన్నది.

—:o:—

## ప్రధానితో కామన్వెల్తు ప్రధానకార్యదర్శి చర్చ

న్యూఢిల్లీ, జనవరి 11: కామన్వెల్తు కార్యాలయపు ప్రధాన కార్యదర్శి శ్రీ అర్నాల్డ్ స్మిత్ నిన్న ప్రధాని శ్రీమతి గాంధితో సమావేశం జరిపారు.

కామన్వెల్తు కార్యక్రమాలపై ఇదివరకే శ్రీ స్మిత్ ఇతర కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.

## ఢిల్లీ గురుద్వారాల పాలనపై తగాదా

### ఆక్రమణ రులపై పోలీసుల బాష్పవాయువు

న్యూఢిల్లీ, జనవరి 11: పాత ఢిల్లీలో ఒక త్రాత్మకమైన గురుద్వారా పిడ్.జాలి ఈ వేళ పిలుపూలు కొంతమంది సాయుధ దుండగులు ఆక్రమించుకొనగా, వారిని తరిగి స్వాధీనం చేసుకొనడానికి పోలీసులు చేసిన సాయంత్రం విస్తారంగా బాష్పవాయువు గోళాలు ప్రయోగించవలసివచ్చింది.

సుమారు 16మంది సాయుధ దుండగులు ఈ గురుద్వారాను ఆక్రమించుకున్నారు. వారిని వెళ్లగొట్టే, గురుద్వారాను తరిగి ఢిల్లీ గురుద్వారా ప్రబంధక్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోక్‌సింగ్‌కు అప్పగించే ప్రయత్నంలో సాయుధ పోలీసు బృందాలు, సరిహద్దు క్షేత్రపరం సువటుకు ఆరుగంటలు పట్టిరంది, ఆ తరువాత బాష్పవాయువు ప్రయోగించారు.

సు ద్వారాను ఆక్రమించుకున్నవారిని చెదరుటకు పంపే ప్రయత్నంలో పోలీసులు మూడు సార్లు గురుద్వారా గోడలు ఎక్కడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. నాలుగవసారి కృతకృత్యులయ్యారు.

అంతకు మునుపు పోలీసులు న్యూఢిల్లీకి ఏడు కిలోమీటర్లు దూరంలోని గురుద్వారా బంగ్లా సాహెబ్‌లో ప్రవేశించి, దానిని ఆక్రమించుకున్న సుమారు 35 మందిని అరెస్టు చేశారు.

పోలీసులు గురుద్వారాలలో బలవంతంగా ప్రవేశించి, వాటి పవిత్రతను భంగిపరచారని గురుద్వారాలపై శ్రీ సంతోక్‌సింగ్, ఆయన సహచరుల పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం నడుపుతున్న శ్రీమతి హర్జిందర్ కౌర్ అన్నారు.

ఇలాంటి పని బ్రిటిష్ వారి హయాంలో కూడా జరుగలేదన్నారు.

—:o:—

## రాజు చీపురుపల్లిలో అగ్ని పమాదం

హైదరాబాద్, జనవరి 11: శ్రీకాకుళం జిల్లా రాజాంకు 11 మైళ్ల దూరంలో గల గుర్రాజు పీపురుపల్లిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 26 గృహాలు దగ్ధమైనాయని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారాన్నుబట్టి తెలుస్తున్నది.

ఆహార ధాన్యాలు, వ్యవసాయ పరికరాలు, వస్త్రాలు, వేరుశనగ, వారి మొత్తం లక్ష విలువగల వస్తు సామగ్రి అగ్నికి ఆహుతి అయింది.

# అకాలీదళితో పొత్తులపై మతతత్వానికి ప్రోత్సాహం

## పంజాబ్ కొత్తకాంగ్రెస్ కార్యకరల భావం

### సంస్థా కాంగ్రెసులో చేరతామని బెదరింపు

న్యూఢిల్లీ, జనవరి 11: పంజాబ్‌లో అకాలీదళ్‌తో కొత్తకాంగ్రెసు పార్టీ పొత్తు కుదుర్చుకున్నట్లయితే అకాలీ మతతత్వాన్ని దురహంకారాన్ని ప్రోత్సహించినట్లు కాగలదని నిన్న ఇక్కడ సమావేశమయిన పంజాబ్ కొత్త కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు.

కొంతమంది స్వప్రయోజన వరులు ప్రారంభించిన ఈ పొత్తు ఉద్యమంవల్ల పెక్కుమంది విధేయకార్యకర్తలు పార్టీకి రాజీనామా యిచ్చి సంస్థా కాంగ్రెస్‌లోనో బి. కె. డి.లోనో చేరవలసిన పరిస్థితి ఏర్పడుతుందని కూడా వారు హెచ్చరించారు.

### నిజలింగప్పకు వీరేంద్రపాటిల్ ఆహ్వానం

బెంగుళూరు, జనవరి 11: ఎన్నికల సర్దుబాట్లకు సంబంధించి సందిగ్ధంగావున్న కొన్ని అంశాలను తేల్చడం కోసం తనతో వ్యక్తిగతమయిన చర్చలు జరపడానికి ఈ నెల 15వ తేదీన ఇక్కడకు రావలసిందిగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను ఆహ్వానించారు.

ఎన్నికల స్థానాలకు పార్టీ సాంతంగా పోటీ చేయాలి, ఎన్ని స్థానాల విషయంలో సర్దుబాట్లు చేసుకోవాలి అనేది స్పష్టంగా లేనందున పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడం కొంచెం కష్టంగా వున్నదని శ్రీ పాటిల్ విలేకరులకు చెప్పారు.

సంస్థా కాంగ్రెస్ సర్దుబాట్లు చేసుకోవాలనుకుంటున్న పార్టీలు అతిగా కోర్కెలు కోరుతున్నాయని తెలిపింది.

ఇదిలా వుండగా మైసూరు సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నాగప్పఆల్వా పార్టీ అభ్యర్థుల తాత్కాలిక జాబితాను తీసుకుని నిన్ననే ఢిల్లీ వెళ్ళారు.

సంస్థా కాంగ్రెస్ రాష్ట్రంలోని 27 లోక్‌సభా స్థానాలలోను 16 నుంచి 19 స్థానాల వరకు పోటీ చేయవచ్చునని తెలుస్తున్నది. ఎస్. ఎస్. పి., స్వతంత్ర జన సంఘాలతో చర్చలు జరుగుతున్నాయి. ఎస్. ఎస్. పి.కి ఒక సీటు, స్వతంత్రపార్టీకి మూడు సీట్లు, లోక్‌సేవక్ సంఘానికి ఒక సీటు,ఇండిపెండెంట్లకు ఒకసీటు ఇవ్వడానికి సంస్థా కాంగ్రెస్ సుముఖంగా వున్నట్లు తెలిసింది.

12 స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించిన జన సంఘం మరికొన్ని సీట్లు కోసం పట్టుబడుతుంది. ఎస్. ఎస్. పి, స్వతంత్ర పార్టీల పదేసి మంది అభ్యర్థుల పేర్లను ఇదివరకే ప్రకటించాం.

### ఎం బూద్రిపాద్‌తో సంస్థా కాంగ్రెసువాయకుల చర్చలు

తిరువేంద్రం:—కేరళ సంస్థా కాంగ్రెస్ నాయకులయిన డాక్టర్ జార్జిథామస్, శ్రీ కె. శంకరనారాయణ్‌లు నిన్న ఇక్కడ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర శాఖకార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్‌ను కలుసుకుని మధ్యంతర ఎన్నికల గురించి మాట్లాడారు.

శ్రీ నంబూద్రిపాద్ ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ తమపార్టీ వైఖరిని వారువారికి వివరించానని, మొత్తం 19 స్థానాలకు తమపార్టీ పోటీచేస్తుందని చెప్పానని, రెండు కాంగ్రెసు పార్టీలను ఎదుర్కొనడం తమ లక్ష్యమని కూడా తెలియజేశానని అన్నారు.

# యు. పి. లో 40 స్థానాలకు సంస్థా కాంగ్రెసు పోటీ

## ప్రధాన కార్యదర్శి ఎస్.డి. మిశ్రా వెల్లడి: ఎన్నికలలో రష్యా పాత్రపై ఆరోపణ

వారణాసి, జనవరి 13: లోక్‌సభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో ఉత్తర ప్రదేశ్‌నుంచి తమ పార్టీ సుమారు 40 స్థానాలకు పోటీచేయగలదని సంస్థాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామ్‌ధర్ మిశ్రా నిన్న సాయంత్రం తెల్పారు.

సంస్థా కాంగ్రెసుకు సుమారు 20 స్థానాలు కేటాయించడానికి త్రివిధ కక్ష సంఘటన అప్పుడే అంగీకరించిందని కూడా శ్రీ మిశ్రా ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెల్పారు.

తమ అభ్యర్థిత్వం, శ్రీ సీ. బి. గుప్తా అభ్యర్థిత్వం గూర్చి అడుగగా, మూడు పార్టీల ఇంతవరకు జరిపిన చర్చలలో శ్రీ గుప్తా పేరు ప్రస్తావనకు రాలేదనీ, తాము మాత్రం అభ్యర్థిగా నిల్వదలచామనీ ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

ఎన్నికలలో శ్రీమతి గాంధితో పోటీ చేసేందుకు శ్రీ వరన్‌సింగ్, శ్రీ రాజనారాయణ్ వంటి పలువురి పేర్లు సూచించబడినవన్నారు.

భారతీయ క్రాంతిదళ్‌తో సర్దుబాట్లు జరుగుతాయనీ, బి. కె. డి. కొన్ని స్థానాలకు పోటీ పెట్టకుండా విడిచిపెడుతుందనీ శ్రీ మిశ్రా తెల్పారు.

జనవరి 15, 16 తేదీలలో ఢిల్లీలో సమన్వయ సంఘ సమావేశానంతరం లోక్ సభ స్థానాల కటికే పోటీచేసే ప్రంట్ అభ్యర్థులపేర్లు ప్రకటించడం జరుగుతుందని శ్రీ మిశ్రా చెప్పారు.

ఎన్నికలప్పుడు అప్పుడే సోవియెట్ యూనియన్ వలుకబడి చూపుతున్నదని ఆయన ఆరోపించారు.

# రాజస్థాన్‌లో మొత్తం 23 సీట్లకు కొత్త కాంగ్రెసు పోటీ

## 13 స్థానాల్లో బి.కె.డి.

జైపూర్, జనవరి 10: రాజస్థాన్‌లో కొత్త కాంగ్రెస్ అన్ని లోక్‌సభ స్థానాలకోసం పోటీ చేస్తున్నది. ఈ రాష్ట్రంలో మొత్తం సీట్లు 23.

ఇక్కడ ఏ ఇతర పార్టీతోను కొత్త కాంగ్రెసు పొత్తు పెట్టుకోడం లేదు.

రాజస్థాన్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నాథురామ్ మిర్ధా నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ఏ పార్టీతోను తాము ఎన్నికల సర్దుబాట్లుచేసుకోబోమని చెప్పారు.

మితవాద కమ్యూనిస్టులు అల్వార్ స్థానం కోరారని కాని తాము ఇవ్వదలచలేదనియాయన తెలిపారు.

రాజస్థాన్‌లో బి. కె. డి. 13 లోక్‌సభ స్థానాలలో పోటీ చేస్తున్నదని అఖిలభారత బి. కె. డి. ఉపాధ్యక్షుడు శ్రీ కుంభరామ్ ఆర్య నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

గంగానగర్, జుంజును, సికార్, దౌసా, భరత్‌పూర్, హిండౌన్, నాగౌర్, జోద్‌పూర్ చిత్తూర్, భిల్వారా, టోంక్, పాలి, అల్వార్ నియోజకవర్గాలకు తాము అభ్యర్థులను నిర్ణయించామన్నారు.

# ప్రజల సార్వభౌమత్వానికి అనుగుణమైన రాజ్యాంగం

## మార్క్సిస్టు పార్టీ ఎన్నికలప్రణాళికలో సూచన

కలకత్తా, జనవరి 11: ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసి, స్వార్థపరులు సార్వభౌమత్వం కాక ప్రజల సార్వభౌమాధికారం వాస్తవంగా వుండే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది.

ఈ పార్టీ కేంద్ర కమిటీ ఇక్కడ సమావేశమై ఎన్నికల ప్రణాళికను నిన్న ఖరారు చేసింది.

శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె మిత్రులైన మితవాద కమ్యూనిస్టులు చెబుతున్నట్లుగా సోషలిజం స్థాపనకు సాధనం రాజ్యాంగమని ఈ ఎన్నికల ప్రణాళికలో తెలిపారు.

విదేశీ, స్వదేశీ గుత్త పెట్టుబడిదారులు, మాజీ సంస్థానాధీశులు, పెద్ద భూస్వాములు, సమాజంలోని ఇతర సంపన్నవర్గాల ప్రయివేట్ ఆస్తులకు వ్యతిరేకంగా శాసనం చేసే అధికారం శాసన సభకు, పార్లమెంటుకు ఉన్నట్లు పరమే రాజ్యాంగం వుండాలని, భూమిపైనా, ఇతర ఉత్పత్తి సాధనాలపైనా సామాన్య ప్రజలకు గల ప్రజాస్వామిక హక్కులను మరింత పటిష్టం చేసే రాజ్యాంగం వుండాలని పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు వ్యవస్థను మార్పు చేయడంతోపాటు న్యాయశాఖను పూర్తిగా పృథక్కరణీకరించాలని ఎన్నికల ప్రణాళిక సూచించింది.

సమాజ వ్యవస్థలో ప్రజల భావాలలో వచ్చిన మమ్మలికమైన మార్పులకు ప్రస్తుత రాజ్యాంగం అనుగుణంగా లేదని సుప్రీం కోర్టు తీర్పులే చెల్లడిస్తున్నవని, అందుచేత రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు వ్యవస్థను పూర్తిగా మార్పు చేయడం అవసరమని విడిచిపెడుతున్నదని పేర్కొనబడింది.

రాజ్యాంగాన్ని సామాన్య ప్రజలకు సులభంగా మార్

SELLING AGENCY APPOINTMENT
WE HAVE PLEASURE IN INTRODUCING FOR THE FIRST TIME IN INDIA PLASTIC (P. V. C.) BED AND TABLE COVERS IN ITALIAN EMBROIDARY DESIGNS IN DIFFERENT SIZES AND VARIOUS EYE-CATCHING COLOURS.
PARTIES WHO CAN PROVIDE SALES GUARANTEE AND WILLING TO INVEST ONLY MAY CONTACT FOR STATE-WISE AGENCY.
PLASTICS (INDIA)
814, DALAL VILLA, SARKHEJ ROAD, AHMEDABAD-7.
PHONE: 77154 GRAM: 'THERMOSET'

మీకు కావలసిన ఇత్తడి, రాగి రేకులు, సర్కిల్సు
హోల్ సేల్‌గాని రీటైల్‌గాని
మరియు
పాత ఇత్తడి, పాత రాగి మజూరీకి
ఇత్తడి, రాగిరేకులు, సర్కిల్సు
తయారు చేయువారు
ఆర్. కె. అల్లాయి అండ్ మెటల్ ఇండస్ట్రీసు
46, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు—1.

## నెల్లూరు మున్సిపాలిటీ - ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టంలోని 83వ సెక్షను అనుసరించి తే 8—1—1970 ది నెంబరు 400 గల తీర్మానములో నెల్లూరు మునిసిపాలిటీవారు, మున్సిపల్ పరిపాలనలోని ఇండ్లు, మరియు స్థలములపై ఒక రెండింట హీదను, మరియు ఖాళీ స్థలములు మీదను అనగా వ్యవసాయమునకు ఉపయోగించబడని స్థలముల పైనను, సదరు చట్టములోని సెక్షను 81; మరియు 85 లనుసరించి అస్తిపన్ను విధింపుటకు ప్రతిపాదించి సదరు పుస్తకము 81 [2] సెక్షను అనుసరించి పబ్లికేషనులోను మరియు, తే 22—1—1970 ది ఆంధ్రపత్రికలోను, ప్రకటించిన తేదీలలోగాయతు 30 రోజుల లోపల పై విధముగా విధింపబోవు ఆస్తిపన్నులపై ఆక్షేపణలుగాని, మరియు, సలహాలుగాని నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌వారి విచారణకొరకు మున్సిపల్ సెక్రటరీవారికి దాఖలు చేసుకొనవచ్చునని ప్రకటించడమైనది.

పై నిర్ణయించిన గడువు కాలములోపల అందిన ఆక్షేపణలను, సలహాలను పరిగణనలోకి తీసుకొని తే. 11—9—1970 ది గల 213వ నెంబరు తీర్మానములో 1—10—1970 లగాయతు, ఆస్తిపన్ను విధింపు రేట్లను, అర్థసంవత్సరపు ప్రతిపదికపై అమలులోకి వచ్చునని నిర్ణయించి వున్నారు. మరలా గవర్నమెంటువారి నెంబరు 748 ఎమ్.ఎ. తే 19—9—1970 ది గల వుత్తర్వుమేరకు నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వారు నెంబరు 329 తే 23—12—1970 ది లో సదరు పన్నురేట్లను 1—4—1971 నుండి అమలు జరుపునట్లు తీర్మానించినారు. కావున నెల్లూరు మున్సిపల్ పరిధిలో ఆస్తిపన్ను విధింపు అర్థ సంవత్సరపు ప్రతిపదికపై తే 1—4—1971 ది నుండి ఈ క్రింద చూపిన షెడ్యూలు దాఖలా రేట్లప్రకారం అమలులోకివచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

I. కొంత భాగముగాని, పూర్తి భాగముగాని సొంతదారులచే స్వాధీనములోనున్న ఇండ్లపై విధించు గ్రేడు వారి రేట్ల వివరము—

| పట్టణ కొలతలు | ఇండ్లు నాటి సమునరించియుండు నెంబరు స్థలములమీద మరియూ అ రెండింటి మీద నికర వార్షికధనపు విలువ | అర్థ సంవత్సరపు మునకు ప్రస్తుత మున్న మూల ధనపు విలువమీద పన్ను రేటు | 1—4—1971 నుండి అర్థ సంవత్సరమునకు మూలధనపు విలువ మీద విధించు పన్ను రేటు శాతము |
|---|---|---|---|
| 1. | రూ. 5,000/—వరకు | లేదు | మాటికి 0—35 పైసలు |
| 2. | రూ. 5,000/—లకు మించి రూ. 10,000/—లోపు వరకు | లేదు | మాటికి 0—38 పైసలు |
| 3. | రూ. 10,000/—లకు మించి రూ. 30,000/—లోపు వరకు | లేదు | మాటికి 0—40 పైసలు |
| 4. | రూ. 30,000/—లకు మించి రూ. 55,000/—లోపు వరకు | లేదు | మాటికి 0—45 పైసలు |
| 5. | రూ. 55,000/—లకు మించి రూ. 1,00,000/—లకు వరకు | లేదు | మాటికి 0—55 పైసలు |
| 6. | రూ. 1,00,000/—లకు పైన | లేదు | మాటికి 0—60 పైసలు |

II. కొంత భాగముగాని, పూర్తి భాగముగాని బాడుగకు యివ్వబడిన ఇండ్లు, మరియూ స్థలములపై విధించు గ్రేడు వారి పన్ను వివరము.

| పట్టణ కొలతలు | ఇండ్లు నాటి సమునరించి వుండు నెంబరు స్థలములమీద లేక రెంటి పైన నికర అద్దె విలువపై విధించు పన్ను రేట్లు | అర్థ సంవత్సరమునకు ప్రస్తుతము వున్న అద్దె విలువపై రేటు | 1—4—71 తేది నుండి అర్థ సంవత్సరమునకు అద్దె విలువపై విధించు పన్ను రేటు శాతము. |
|---|---|---|---|
| 1. | రూ. 600/—ల వరకు | 14½% | 14.25% |
| 2. | రూ. 600/—లకు మించి రూ. 1200/—లోపు వరకు | డిటో | 14.5% |
| 3. | రూ. 1200/—లకు మించి రూ. 2400/—లోపు వరకు | డిటో | 15% |
| 4. | రూ. 2400/—లకు పైన | డిటో | 15.5% |

III. మూల ధనపు విలువమీద మరియూ అద్దె విలువమీద 1—4—1971 నుండి విధింపబడు పన్నుల రేట్లయొక్క తరగతుల వారి వివరము.

| | | |
|---|---|---|
| 1. | సాధారణ పనులకు విధింపబడు పన్ను | — మొత్తము పన్నుమీద 26% |
| 2. | మంచినీటి సరఫరా మరియూ మురుగు నీటి కాల్వల పనులకు విధించు పన్ను | — మొత్తము పన్నుమీద 25% |
| 3. | పాయిఖానా వగైరా పారిశుద్ధ్య పనులకు విధించు పన్ను | — మొత్తము పన్నుమీద 12% |
| 4. | విద్యుచ్ఛక్తి పనులకు విధించు పన్ను | — మొత్తము పన్నుమీద 22% |

IV. విద్యా నిర్వహణ కొరకు విధింపబడు పన్ను — మొత్తము పన్ను మీద 15%

V. మురుగు నీటి పన్ను, మరియు మంచి నీటి పన్ను 5 : 4 నిష్పత్తిలో వేయింపబడును.

VI. కట్టడములు లేక ఖాళీ స్థలముల మూల ధనము విలువ రూ. 400/—ల వరకు, మరియూ సంవత్సర అద్దె విలువ రూ. 36/—వరకు వున్న వాటిపైన మున్సిపల్ కౌన్సిలువారిచే ఆస్తి పన్నును మినహాయింపబడును.

VII. ఖాళీ స్థలములు అనగా వ్యవసాయమునకు ఉపయోగింపబడనవియు, ఇండ్ల ఆవరణములో వుండనట్టివియూ అగు వాటిపై వాటి మూలధనపు విలువమీద అర్థ సంవత్సరమునకు మాటికి 0—75 పైసలు ప్రకారము పన్ను విధింపబడును.

పై పన్ను యీ క్రింది తరగతుల వారికి ప్రకారము ఉండును.

| పట్టణ నెంబరు | ప్రస్తుతమున్న పన్ను మూలధనము విలువపై ప్రతి అర్థ సంవత్సరమునకు | 1—4—1971 తేది నుండి అర్థ సంవత్సరమునకు మూలధనం విలువపై విధింపబడుతున్న |
|---|---|---|
| 1. | సాధారణ పనులకు విధింపబడు పన్ను | ¼% ¼% |
| 2. | మంచి నీటి సరఫ మరియు మురుగు నీటి కాల్వల పనులకు విధించు పన్ను | ¼% ¼% |
| 3. | పాయిఖానా వగైరా పారిశుద్ధ్య పనులకు విధించుపన్ను | 1/16% 1/16% |
| 4. | విద్యాపనులకు విధించు పన్ను | 1/8% 1/8% |
| 5. | విద్యుచ్ఛక్తి పనులకు విధించు పన్ను | 1/16% 1/16% |
| | మొత్తము | 0—75% 0—75% |

VIII. లోకల్ బాడీస్ చట్టము 1960 ప్రకారము ఆస్తి పన్నుపై ప్రతి రూపాయికు రూ. 0—04 పైసలు చొప్పున గ్రంథాలయపు పన్ను విధింపబడును.

IX. ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా సర్‌చార్జి చట్టము 1958 ప్రకారము భవనము లపై విధించిన ఆస్తిపన్ను పై సర్‌చార్జి విధింపబడును.

కమిషనర్ ఆఫీసు, నెల్లూరు.
తేది: 30—12—1970

[సం] ఎన్. రామశాస్త్రులు జాయింటు కార్యదర్శి, నెల్లూరు మునిసిపాలిటీ.

# హిందూ మహాసముద్రంలో సైనికసావరాలు: భారత్ ఎఖురి

## బ్రిటిష్ ప్రధాని శ్రీ హీత్‌తో చర్చలలో ప్రధాని శ్రీమతి గాంధీచే స్పష్టీకరణ

ఇటీవల హైదరాబాదులో అఖిలభారత పన్నుల సిబ్బందివారికి ఉపన్యాసం శ్రీ పదకో ప్రారంభోత్సవం చేశారు.

న్యూఢిల్లీ, జనవరి 11 : జల్ల విక్షేపములు లేకుండ దక్షిణాఫ్రికా దేశానికి ఆయుధాల అమ్మకం పునరుద్ధరణ పట్ల, హిందూ మహాసముద్ర ప్రాంతంలో సైనిక స్థావరాల యేర్పాటు పట్ల, భారత్ తీవ్ర ఆక్షేపం తెలిపి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్ హీత్‌కు స్పష్టం చేశారు.

బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హీత్, భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి లిరువురు నేడు రెండు గంటల సేపు అధికార చర్చలు నెరపారు.

ఇరు దేశాల ప్రధానమంత్రులుకూడా పై అంశాలు రెండింటిమీదా కూడా తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేశారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా విషయంలో కొన్ని కామన్వెల్త్ దేశాలు అదికనుక అమలు జరిగితే కామన్వెల్త్ నుండి బయటికి పోగలమనికూడా హెచ్చరించాయి. ఈ సమస్యను పరిష్కరించే మార్గమేదైనా సింగపూర్‌లో కామన్వెల్త్ ప్రధానుల సభలో గట్టిగా యోచించాలని యీ వాయకులు భావించారు. దక్షిణాఫ్రికాకు ఆయుధాల అమ్మకం అంశంపై కామన్వెల్త్ ఐక్యత దెబ్బతిని పోవడం జరుగరాదన్న అభిప్రాయంతో బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హీత్ ఏకీభవించారు.

శ్రీమతి గాంధి కూడా సింగపూర్ సభకు హాజరయినట్లయితే లాభంటుందన్న బ్రిటిష్ ప్రధానమంత్రి హీత్ మాదనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ పరిస్థితిని వివరించారు.

హిందూమహాసముద్రం పైనిక స్థావరాలు అణుస్థావరాలు లేని ప్రాంతంగా ఉండాలన్న భారత్ ఆకాంక్షను, లూసాకా విలంధ రాజ్యాలు తీర్మానాన్ని అమలు జేయాలన్న భారత ఆందోళనను శ్రీ ఎడ్వర్డ్ హీత్‌కు ఆమె వివరించారు.

ప్రధానమంత్రులు ఇరువురు రాష్ట్రపతి భవన్‌లోనే కలుసుకుని మొదట ఒక 90 నిముషాలసేపు ఇరు పక్షాల ప్రతినిధులు ఎవ్వరూ లేకుండానే చర్చలు జరిపారు. ఆటుతరువాత చర్చలలో ఇరు దేశాల ప్రతినిధి బృందాలు పాల్గొన్నారు.

యీ చర్చల సందర్భంలోనే శ్రీ హీత్ పాకిస్తాను అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తో తాము జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు.

బ్రిటిష్ స్టాన్‌ఫోర్డ్‌తోమున్న తూర్పు ఆఫ్రికా భారతీయులకు సహాయం చేసే విషయమై కూడా శ్రీమతి గాంధి శ్రీ హీత్‌కు కొన్ని సూచనలు చేశారు. శ్రీ హీత్ తమ అభిప్రాయాన్ని వివరంగా భారత ప్రధానికి తెలియజేశారు. బ్రిటన్‌లో అమలుకావున్న కొత్త వలస చట్టం యీనాటికీ అక్కడ ఉన్న భారతీయులకు ఎట్టి యిబ్బందిని కలిగించదు అని శ్రీ హీత్ చెప్పారు.

వేర్వేరు ఆర్థిక రంగాలలో బ్రిటన్ చేస్తున్న సహకారాన్ని శ్రీమతి గాంధి ప్రశంసించారు. ముమ్మందు బ్రిటన్ భారత్‌లో ఆర్థిక సాంకేతిక సహకారాన్ని ఇంకా ఎక్కువగా మంజూరుచేసే పద్ధతిలో చేయగలదు అని శ్రీ హీత్ హామీ యిచ్చారు.

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ కూడా చర్చలలో పాల్గొన్నారు. దాదాపాలో సమిష్టి నిధిలో బ్రిటన్ ప్రవేశం కామన్వెల్త్ దేశాలపై చెప్పుకోదగిన అంశాన్ని శ్రీ సింగ్ ఉద్ఘాటించారు. శ్రీ హీత్ ఈ విషయంపై మరాధారం చెప్పారా కామన్వెల్త్ దేశాల మార్కెట్ విషయం దృష్టిలో వుంచుకుని వాటి ప్రయోజనాలకు దెబ్బ తగలకుండా చూడటం జరుగుతుంది అని అన్నారు.

శ్రీమతి గాంధి నేడు బ్రిటిష్ ప్రధాని గౌరవార్థం విందు చేశారు. బ్రిటిష్ ప్రధాన మంత్రి రాష్ట్రపతి వి. వి. గిరిని ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్‌ను కలుసుకున్నారు.

బ్రిటిష్ గౌరవార్థం శ్రీమతి గాంధి విందు చేసి ఆ సందర్భంలో మా స్నేహితుడా బ్రిటన్ నుంచి భారతకు అధికార దత్తం కావడం అనే చరిత్రలో చాలా గొప్ప సంఘటన అని అన్నారు. భారత్‌లో 5 వ సారి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బ్రిటిష్ ప్రధాని రావటం భారత జాతీయ జీవనంపై బ్రిటిష్ ప్రభావాన్ని గమనించటానికి మరింత దోహదం చేసింది అని ఆమె అన్నారు.

### పత్రికా విలేఖరులతో బ్రిటిష్ ప్రధాని గోష్ఠి

నేటి సాయంకాలం ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మా స్నేహితుడా బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్, భారత్ బ్రిటన్ దేశాల మధ్య సంబంధాలు బాగున్నాయని అన్నారు. నేటి ఉదయం భారత ప్రధానితో తాము జరిపిన చర్చలు విలువైనవిగాను ఫలప్రదమైనవిగాను వున్నాయి అని ఆయన పేర్కొన్నారు.

ఒక విలేఖరి ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు కొంచెం యిబ్బందికరంగా వున్నా యన్నప్పుడు శ్రీ హీత్ ఆయనకు అంగీకరించ లేదు. ద్విపక్షికి సంబంధించి సరళ రెండు దేశాలకు మధ్య పెద్ద ఇబ్బందికరమైన సమస్యలేమీ లేవు అని ఆయన అన్నారు. శ్రీమతి గాంధి తమ గౌరవార్థం విందు చేసిన అనంతరం 90 నిముషాలు తమతో ఇరుదేశాల సంబంధాల గురించి చర్చించామని శ్రీ హీత్ వెల్లడి చేశారు.

రెండు దేశాల మీద ప్రభావాన్ని చూపించుతున్న అనేక అంశాలపై సమస్యలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఆ విధంగా తమకు కలిగింది అని, ఈ సందర్భంలోనే ప్రపంచ వ్యవహారాలను కూడా చాలావరకు కూలంకషంగా చర్చించామని బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ వివరించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా జరుపుటకు బ్రిటన్‌కుగల కారణాలను వివరించారు. ఈ అంశంపైనున్న తీవ్ర భేదాభిప్రాయాలను కామన్వెల్త్ ప్రధానుల సభ చర్చించగలదని తాము తమవారు బ్రిటన్ ఈ విధానాన్ని సమర్థించగలరని శ్రీ హీత్ వెల్లడి చేశారు.

శ్రీ హీత్ నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, హిందూ మహాసముద్రంలో రష్యా నౌకల ఉనికి క్రమాదం పెరుగుతున్నందున బ్రిటిష్ వాణిజ్య నౌకలు స్వేచ్ఛగా ప్రయాణం చేసే విషయంలో బ్రిటన్‌కుగల జాతీయ ప్రయోజనాలను కామన్వెల్త్ దేశాలు గుర్తించాలని తాను భావిస్తున్నానన్నారు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో గత బలేళ్లలోను రష్యా తన యుద్ధ నౌకలను తిప్పి అధికరించిందని, సైప్రస్‌పై ఒప్పందం ప్రకారం బ్రిటన్ తన వాణిజ్య నౌకల రక్షణ నిమిత్తమే దక్షిణాఫ్రికాకు ఆయుధాలు విక్రయించాలని కోరుతున్నదని ఆయన చెప్పారు.

అయితే ఈ సమస్యపై కామన్వెల్త్ విచ్ఛిన్నమవుతుందని మీరు భయపడుతున్నారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, హీత్ సమాధానమిస్తూ, ప్రస్తుతమున్న ప్రతిపదికపైనే సంస్థ కొనసాగుతుందని, కామన్వెల్త్‌లోని దేశాలు పరస్పరం జాతీయ ప్రయోజనాలను గుర్తించడం ముఖ్య మైన విషయమని అన్నారు.

సింగపూర్ సమావేశంలో జరిగే చర్చలను దృష్టిలో పెట్టుకుని దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరా సమస్యపై తమ ప్రభుత్వ విధానాన్ని బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటించగలనని ఆయన తెలిపారు.

### భారత్‌తో సత్సంబంధాలు

భారత్‌తో తమ సంబంధాలు చక్కగా వున్నవని, రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బ తినడానికి ఏ పెద్ద సమస్య అడ్డుగా లేదని, ఏదేని పొట్టు బయటకు ఈ దేశంలోకి స్వేచ్ఛగా వస్తున్నవని, ఈ విషయమై శ్రీమతి ఇందిరాగాంధి తనకు హామీ ఇచ్చారని హీత్ పేర్కొన్నారు.

హిందూ మహాసముద్రంలో రష్యా నౌకల ఉనికిపట్ల తమ వైఖరిలో విభేదిస్తున్న భారత్, శ్రీలంక వంటి దేశాల అభిప్రాయాలను కూడా తాను అర్థం చేసుకున్నానని, గత 150 సంవత్సరాలుగా తేయలేని పని రష్యా ఇప్పుడు హిందూ మహాసముద్రంలో నౌకలను వుంచడం ద్వారా సాధించినదన్న విషయాన్ని తాను శ్రీమతి గాంధి దృష్టికి తెచ్చానని, ఎవరు ఏమనుకున్నా బ్రిటన్‌కు మాత్రం ఇది తీవ్రమైన విషయమేనని ఆయన అన్నారు.

రష్యాతో మాకు చాలా అనుభవం వుంది. దాని విస్తరణ విధానమేమిటో మాకు బాగా తెలుసు. రష్యా విస్తరణ విధానం ఎత్తిమరా పిడుగు, ఆఫ్రికాలో రుజువైంది అని హీత్ పేర్కొన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, హిందూ మహాసముద్రంలోని డిగోగార్షియా దీవిలో అమెరికాతో 1966లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు వార్తా ప్రసార కేంద్రాన్ని మాత్రమే నెలకొల్పుతున్నామని, అక్కడ వుండే సిబ్బంది కూడా స్వల్పంగానే ఉంటుందని చెప్పారు.

పశ్చిమాసియా సమస్య సమితి తీర్మానం ప్రాతిపదికగా పరిష్కారం కావడానికి బ్రిటన్ తోడ్పడగలదని ఆయన అన్నారు.

# కేంద్ర అంశంగా ప్రాథమిక విద్య

## —ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : ప్రాథమిక విద్యను కేంద్ర అంశంగా చేయాలని, 150—300 రూపాయల జీతాలు వేతన స్కేలును ప్రాథమిక ఉపాధ్యాయులకు అమలుపరచవలయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. యిక్కడ జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సంఘం హైదరాబాద్ శాఖ ఆధ్వర్యాన పురానాపూల్‌లోని వీరభద్ర హిందీ విద్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి నగర శాఖ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

కేంద్ర కరువు భత్యం అమలు, ప్రాథమిక విద్యా విధానాల సంఘాన్ని నియమించాలని, జిల్లామండలులకు ఉపాధ్యాయ విద్యాశాఖవర్గాల నుండి జరిగే ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు, ఓటింగ్ హక్కు యివ్వాలని కోరే తీర్మానాలను సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. జోజ్ ప్రతిపాదించారు.

విద్యను పంచాయతీరాజ్య సంస్థలనుండి తప్పించాలని, 96—200 రూపాయల స్కేలులో ఉన్నవారికి 33 శాతం శాతం మేరకు, 75—136 రూపాయల స్కేలులో ఉన్నవారికి 200—240 రూపాయల స్కేలును మంజూరు చేయవలసినదని, ప్రాథమికోపాధ్యాయుల పిల్లలకు విశ్వవిద్యాలయ స్థాయిలో ఉచితంగా విద్య నమకార్యవలసిందని కూడా సమావేశం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎ. జె. సోమసుందరం, అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సంఘం సెక్రటరీ శ్రీ వి. శేషయ్య, నాంపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. నారాయణ, ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ శ్రీ కె. రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జార్జ్‌రావు, నగర కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ రఫీయుద్దీన్ సమావేశంలో ప్రసంగించారు.

## జానపద గేయాల సలహా సంఘం

### 5 జిల్లాల నుంచి 25 గేయాల ఎన్నిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ జానపద గేయాల సలహా సంఘం రెండవ సమావేశం సమాచార, ప్రజా సంబంధాల యాత్రాభివృద్ధి శాఖ కార్యాలయం ఆవరణలో జనవరి 7వ తేదీన డాక్టరి బి. ఎస్. రాములు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరయిన సభ్యులలో డాక్టర్ వారి ఆదిశేషు, డాక్టర్ శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి, శ్రీ బి. కృష్ణంరాజు, శ్రీ ఎల్లోరా, శ్రీ ఎన్.వి. నారాయణరావు ఉన్నారు.

అనంతపురం, కడప, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో సేకరించిన పెద్ద జానపద గేయాలను సంఘం పరిశీలించి రికార్డింగ్‌కుగాను 25 పాటలను ఎన్నిక చేశాయి. రికార్డు చేయడానికి, ఇతర ప్రచార జానపద గేయాలను సేకరించడానికి జిల్లాలో పర్యటించాలని సంఘం తీర్మానించింది. మిగిత రచయితలు వ్రాసి ప్రచురించబడిన జానపద గేయాల గ్రంథాలను ప్రజల పరిశీలన కోసం బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆస్థానం ఆయ్యేటట్లు చూడాలని, దీనివల్ల ప్రజలలో జానపద గేయాల ప్రచారం పెరగడానికి వీలు ఉంటుందని సంఘం భావించింది

# పేక్ అబ్బుల్లాపై బహిష్కరణ ఉత్తర్వు అతి దురదృష్టకరం

## ఆర్. ఆర్. దివాకర్ స్పష్టీకరణ: ప్రభుత్వం చర్యపై గోపాలన్, నంబూద్రిపాద్‌ల విమర్శ

కోజికోడ్, జనవరి 11 : కాశ్మీరులో ప్రవేశించరాదని షేక్ అబ్దుల్లాపై ప్రభుత్వం జారీ చేసిన బహిష్కరణ ఉత్తర్వు అత్యంత దురదృష్టకరమైనదని గాంధి శాంతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. ఆర్. దివాకర్ విస్పష్టంగా అభివర్ణించారు.

ఈ ఆదేశం ఒక అణచివేత చర్యగా కనబడుతున్నది. స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలపై ఇది ఒక మచ్చలాగా కనబడుతుంది అని ఆయన విలేఖరుల సమావేశంలో ప్రకటిస్తూ అన్నారు.

పై బిపైట్ ప్రకటు పేర్పాటు చర్యలకు పాల్పడితే ప్రకటను పూర్తిగా నిషేధించాలి గాని, ఇలా ఎవరో కొందరు వ్యక్తులను జమ్ము కాశ్మీరులో ప్రవేశించరాదని నిషేధించటం తగదని శ్రీ దివాకర్ స్పష్టం చేశారు.

షేక్ అబ్దుల్లాను పార్లమెంటుకుగాని, కాదు సభకుగాని ఎన్నిక కానిచ్చి ఆయన చేత రాజ్యాంగబద్ధుడిని, అనిపించి వుంటే బాగుండేది అని గూడా శ్రీ దివాకర్ పేర్కొన్నారు.

### గోపాలన్ విమర్శ

మద్రాసు, జనవరి 11 : షేక్ అబ్దుల్లా పైనను, మరో ఇద్దరు నాయకులపైనను జారీ చేయబడిన బహిష్కరణ ఉత్తర్వు, ప్రకటు కార్యకర్తలను అణచ్చు చేయటాన్ని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న నిశితంగా విమర్శిస్తూ, లోకసభ ఎన్నికలలో జమ్ము కాశ్మీర్‌లోని ప్రతిపక్షాలు పాల్గొనకుండా నిరోధించటానికి ప్రభుత్వం జరిపిన సిగ్గుమాలిన చర్య అని అభివర్ణించారు.

### నంబూద్రిపాద్ నిరసన

త్రివేంద్రం, జనవరి 11 : ఏదో ఒక రాజకీయ పక్షాన్నిగాని, రాజకీయ భావాలనుగాని అణచివేసి ఎన్నికలు జరపాలనుకోవటం అతి తీవ్రమైన అంశమని షేక్ అబ్దుల్లాపై జారీ అయిన బహిష్కరణ ఉత్తర్వుపై వ్యాఖ్యానిస్తూ మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నిన్న పేర్కొన్నారు.

ఒక మాజీ ముఖ్యమంత్రి చాలా ప్రముఖుడన్నైన వ్యక్తిగా తజూరు అయినాడనీ, ఆయన ఎన్నికలలో పాల్గొనటం గూడా ప్రమాదకరమని ప్రభుత్వం భావించటంలోనే ఏదో పెద్ద తప్పు వున్నదని ఆయన అన్నారు.

టైప్ స్కేల్ గుమాస్తాలుగా నియామకము

టైపు స్కేల్ గుమాస్తాల కేడర్‌లో నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం రు: 110—4—150—5—175—ఇ—6—205—7—240 మరియు అనుమతింపబడు సాధారణ అలవెన్సులు.

ఖాళీలు:—సుమారు ఖాళీల సంఖ్య 23. ఇందులో షెడ్యూలుకులమింకుమూడు షెడ్యూలు తెగలకు రెండు, మాజీ సైనికులకు రెండు కేటాయించబడినవి.

వయస్సు : తేది 1—1—70 తేది వాటికి అభ్యర్థులకు వయస్సు 18 సంవత్సరములు పూర్తయ్యి, 23 సంవత్సరములకు మించరాదు గల వయోపరిమితిని షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు మరియు మాజీ సైనికులకు, ప్రత్యేకాజ్ఞ యిన స్వర్గకారులకు యింకా అభ్యర్థులకు సూచనలలో తెలిపిన సడలింపు నిబంధనల మేరకు సడలించబడును.

అర్హతలు : అభ్యర్థులు పి. డి. సి. నుండి గాని ఒక యూనివర్సిటీ లేదా బోర్డు నిర్వహించిన మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను. ఎస్. ఎస్. సి.లో ఉత్తీర్ణత కూడా తగు ఉద్యోగములకు సరిగ్గానుకు తీసుకొనదగు జాని హయ్యర్ సెకండరీ పబ్లిక్ పరీక్షలో న్యూనత్వయిన్న 11వ తరగతిలో ఉత్తీర్ణత అంగీకరించబడదు. అర్హత గల అభ్యర్థులు షెడ్యూలు / షెడ్యూలు కులములకు గల రిజర్వేషనులకు లోబడి యోగ్యతాక్రమంలో వారు మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షలో పొందిన మార్కులు మరియు పెట్టు కీర్యార్థతలు, స్పోర్టులకు యివ్వబోయే మార్కుల సమన్వరించి ఎన్నిక చేయబడును.

ఎన్నిక కాబడిన అభ్యర్థులకు ఉద్యోగములో నియమింపబడుటకు ఎనిదు మూడు నెలల శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలములో ట్రైనింగ్ అలవెన్సు నెలకు రు. 80 వంతున చెల్లింపబడును. మరియు డిపార్టుమెంటల్ నిబంధనలు మేరకు ఇంగ్లీషులో నిర్వహించబడు పరీక్షకు వారు పాసైన గ్రేడులో కన్ఫర్మ్ అగుటకు ముందుగా ఉత్తీర్ణులు కావలయును.

దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది: 8—2—71 దరఖాస్తు ఫారములు సూచనలను ఉచితముగా జిల్లా మేనేజర్ వారి కార్యాలయము, పెబిపిస్, హైదరాబాద్—33 నుండి పొందవచ్చును. అభ్యర్థులు దరఖాస్తులకై పంపే అభ్యర్థనలకు స్వంత చిరునామా వ్రాసిన స్టాంపులు అంటించిన (24 x 10 సెం.మీ.) కవరును జతపర్చి పంపవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు అవసరమైన డాకుమెంట్లతో సరాసరిగాని లేదా సమీపమందలి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ద్వారాగాని లేదా ప్రభుత్వ సర్వీసులో వున్న వారు తమ శాఖాధికారి ద్వారా కార్యాలయమునకు 8—2—71 తేది లోగా అందునట్లు పంపవలెను.

సక్రమముగా లేని దరఖాస్తులు, మరియు గడువు తేదీకి తర్వాత చేరు దరఖాస్తులు నిరాకరించబడును. ఎన్నికైన అభ్యర్థులకు మాత్రమే నివేదికలు తెలియజేయబడును. లోగడ రిక్రూట్‌మెంట్‌లో ఇతర కులములు, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల, మాజీ సైనికులు పొందిన కనిష్ఠ శాతం మార్కులు క్రమవరుగా 73.42, 65.71, 58, 56.4

ఏ విధంగా సలుకుబడిని, సిఫార్సులు వినియోగించినప్పటికీ అభ్యర్థులు అనర్హులు కాగలరు.

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా.

davp 711(98)70

కుట్టు యంత్రముల పీఠములు కావలెను

ఉషా కుట్టు యంత్రములకు పాత యంత్రములు పీఠములను తయారు కొనుటకు తయారుగా వున్నాము. దీర్ఘ కాలికమైన ఆర్డరులపై నెలకు వెయ్యి నుండి 1000 పీఠములు కావలసియున్నవి.

పాత పద్ధతిన ఫ్యూ పీఠము యొక్క తూకము సుమారుగా 2½ కిలోగ్రాములై యుండవలెను. ఈ పీఠములను మా పెట్టెపై పేపరు ప్రకారము అమ్ముటకు తయారుగా సిద్ధంగా తేయవలెను. అగ్గా మెషీనింగు, స్టాన్ ఎనామలింగ్ పద్ధతిలో పాలిషింగు తో, లోపల మార్పులతో, తెక్కి పెట్టెలలో బిగించి పంపవలెను.

ఈ సరుకులు చేయు పనులు గల కాంట్రాక్టర్లు / అమ్మకపు లు క్రింది అడ్రసునకు వ్రాయవలెను.

ఇండస్ట్రియల్ & అలైడ్ సేల్స్ పి. ఎల్.
1, జాన్‌సాలన్ ఎస్టేట్, న్యూఢిల్లీ—55.

inalsa

కావలెను

పొదుపుతో పని చేయుటకు మంచి అనుభవము గల లారీడ్రైవర్లు లారీ గుమాస్తాలు కావలెను. కావలసిన వేతనము వగైరా పూర్తి వివరములతో దరఖాస్తు చేయండి. దుర్గాప్రసాద్, లంబాడాహిల్స్, హైదరాబాద్—34

భర్త: నే నెంగూ పోతాను. తర్వాత నీ గతేమిటని ఏడుస్తున్నాను.

భార్య: ఏంచేస్తాను! చావొచ్చేదాకా మీకోసం ఏడుస్తూ, ఇల్లు అద్దెలకీ డబ్బు, పప్పులకీ లిప్పుకుంటూ బతుకుతాను.

ఈ భార్యాభర్తల్ని 'ద్రోహి' చిత్రంలో చూడండి.

నిరోధ్

కుటుంబ నియంత్రణకు మలుపైన, సురక్షితమైన వస్తు

ఈనాడు, పిల్లలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్లు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా వేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) మలుపైనది, సురక్షితమైనదీ కాబట్టి ప్రపంచమంతటా దానిని పుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను పుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మెరిసేకం రబ్బరుతో తయారుచేయబడినది. దానికి ప్రత్యేకం పన్నీరుపూసారు. అందువల్లనే 15 పైసలకూ కి దొరువున తక్కువ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు నిరోధ్ రబ్బరు తొడుగులను కిరాణా దుకాణాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, కిళ్లీ దుకాణాలు మొదలైన తోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం మంచినికోరుకునే పురుషులకు—నిరోధ్

రేటు 70/15

దులీప్ ట్రోఫీ క్రికెట్:

# జయసింహా, అబీద ఆలీల సెంచరీలు

## 1 ఇన్నింగ్స్‌లో దక్షిణమండలం ఆధిక్యత

బొంబాయి, జనవరి 11: ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్స్‌లో దక్షిణ మండలం జట్టు నేడు టీ విరామ సమయానికి తూర్పు మండలంపై మొదటి ఇన్నింగ్స్‌లో అత్యంత ముఖ్యమయిన ఆధిక్యతను సంపాదించింది. నేడు టీ విరామ సమయానికి దక్షిణ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 430 పరుగులు తీసింది. అంటే తూర్పు మండలం జట్టుకంటే 48 పరుగుల ఆధిక్యతతో వున్నది.

జయసింహా, అబీద్ ఆలీల సెంచరీల కొట్టారు. జయసింహా 131 పరుగులకు అబీద్ ఆలీ 120 పరుగులకు అవుటయ్యారు. అంతకు ముందు అబ్బాస్ ఆలీ బేగ్ 80 పరుగులు తీశాడు. టీ వేళకు కృష్ణమూర్తి 36 పరుగులతోను, గోవింద రాజన్ 32 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు. తూర్పు మండలం జట్టులో సంహాలీ 104 పరుగులకు 3 వికెట్లను నడగొట్టాడు.

## గుడివాడలో బాడ్మింటన్ పోటీలు

### 9వ తేదీ నాటి ఫలితాలు

గుడివాడ, జనవరి 11: ఇక్కడ జరుగుతున్న 26వ జాతీ బ్యాడ్మింటన్ చాంపియన్ పోటీలలో 9వ తేదీనాటి ఫలితాలు దిగువ విధంగా వున్నాయి.

పురుషుల విభాగంలో రైల్వేస్ జట్టు పుదుచ్చేరిని 29—12, 29—12తోను, తమిళనాడు జట్టు మహారాష్ట్రను 29—15 29—13 తోను తమిళనాడు జట్టు హైదరాబాద్‌ను 29—17 29—15 తోను, మైసూరు జట్టు ఒరిస్సాను 29—18, 29—18 తోను పశ్చిమ బెంగాల్ జట్టు ఢిల్లీని 29—20 29—17 తోను హైదరాబాద్ జట్టు, పశ్చిమ బెంగాల్‌ను 29—18, 29—9 తోను, మైసూరు జట్టు కేరళను 16—29, 29—18 తోను, కేరళ జట్టు మహారాష్ట్రను 29—16, 29—11 తోను, తమిళనాడు జట్టు పుదుచ్చేరిని 29—10, 29—8 తోను, బీహార్ జట్టు ఢిల్లీని 29—23, 29—6 తోను ఆంధ్ర జట్టు మధ్యప్రదేశ్‌ను 29—4, 29—6 తోను రైల్వేస్ జట్టు ఒరిస్సాను 29—13, 29—11 తోను నోడించాయి.

బాలుర విభాగంలో తమిళనాడు జట్టు మధ్యప్రదేశ్‌ను 29—20, 22—29, తోను హైదరాబాద్ జట్టు మహారాష్ట్రను 29—19, 29—22 ను, కేరళ జట్టు ఒరిస్సాను 29—26, 29—16 తోను ఆంధ్ర జట్టు పుదుచ్చేరిని 29—7 29—1 తోను వోడించారు.

స్త్రీల విభాగంలో ఆంధ్ర జట్టు మహారాష్ట్రను 29—22 29—14తో ఓడించింది.

## 10వ తేదీ ఫలితాలు

10వ తేదీ పోటీల ఫలితాలు: పురుషుల విభాగంలో రైల్వేస్ జట్టు బీహార్‌ను 29—11, 29—5 తోను, మైసూరు జట్టు పుదుచ్చేరిని 29—9, 29—16 తోటు ఆంధ్రజట్టు బెంగాల్‌ను 29—9, 29—8 తోను, ఆంధ్రజట్టు బెంగాల్‌ను 29—9, 29—8 తోను వోడించారు. హైదరాబాద్ జట్టు బీహార్‌ను 29—17, 29—15 తోను, రైల్వే జట్టు కేరళను 29—14 29—10 తోను కేరళజట్టు ఢిల్లీని29—11, 29—14 తోను, బాలుర విభాగంలో తమిళనాడు జట్టు బీహార్‌ను 29—19, 29—19 తోను, మధ్యప్రదేశ్ జట్టు ఒరిస్సాను 29—28, 21—29, 29—12 తోను ఆంధ్రజట్టు మహారాష్ట్ర (పూనా)ను 29—6, 29—3 తోను కేరళ జట్టు పుదుచ్చేరిని 29—21, 29—23 స్కోరు తోను నోడించాయి.

సాయంకాలం జరిగిన పోటీలలో పురుషుల విభాగంలో పుదుచ్చేరిజట్టు, మహారాష్ట్రను 29—23, 29—27 తోను రైల్వేస్ జట్టు మధ్యప్రదేశ్‌ను 29—18, 29—10 తోను తమిళనాడు మైసూరును 26—29, 29—16, 29—17 తోను హైదరాబాద్ మహారాష్ట్రను 29—4, 29—10 తోను, రైల్వే, పశ్చిమబెంగాల్‌ను 29—4, 29—19 తోను హైదరాబాద్ ఢిల్లీని 29—7, 29—13 తోను వోడించారు. బాలుర విభాగంలో మైసూరు మధ్యప్రదేశ్‌ను 21—29, 29—21, 29—17 తోను తమిళనాడు పుదుచ్చేరిని 29—27, 29—25తోను, మధ్యప్రదేశ్ హైదరాబాద్‌ను 29—17, 16—19, 29—18 తోను నోడించాయి.

బాలికల విభాగంలో మహారాష్ట్ర జట్టు మొదటి గేములో కేరళను 29—15తో నోడించింది. రెండవ గేములు కేరళ 29—24 స్కోరులో గెలుచుకొన్నది. ఇది పూర్తి కాలేదు. (వ్రా. వి.

## యు. పి. నుండి విశాల హర్యానా పార్టీ పోటీ

లక్నో, జనవరి 10: లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో ఇదు నియోజక వర్గాలలో విశాల హర్యానా పార్టీ అభ్యర్థులు పోటీ చేయగలరని పార్టీ నాయకుడు రఘుపీతేంద్రసింగ్ నిన్న ప్రకటించారు.

యు. పి. లో కొత్త కాంగ్రెసుతో గాని, బి. కె. డి తో గాని తమ పార్టీ ఎన్నికల పొత్తు గాని, సర్దుబాట్లు గాని చేసుకొనే అవకాశం లేదని ఆయన అన్నారు.

అయితే యు. పి. లో మహాత్తర కూటమి అభ్యర్థులను తమ పార్టీ బహుశా బలపర్చగలదని కూడ ఆయన తెలిపారు.

—:o:—

## చిన్న దేశాలకు చక్కని ఆదర్శం

### తాష్కెంట్ ప్రకటన గూర్చి రష్యా అభివర్ణన

మాస్కో, జనవరి 11: తాష్కెంట్ ప్రకటన అయిదవ వార్షికోత్సవం సందర్భంగా సోవియెట్ యూనియన్ నిన్న ఒక ప్రకటన చేస్తూ, సామ్రాజ్యవాదం మండి బయటకు పడి అనేక సమస్యలను ఎదుర్కొంటున్న చిన్న చిన్న దేశాలకు తాష్కెంట్ ప్రకటన ఒక ఆదర్శం వంటిదని అభివర్ణించారు.

టాస్ వార్తా సంస్థ నిన్న ఒక ప్రకటన జారీచేస్తూ, దేశాల మధ్య వివాదాల పరిష్కారానికి బలప్రయోగం తగదనీ, చర్చలే మార్గమనీ యీ ప్రకటన బుజువు చేసిందని అభివర్ణించింది.

1966జనవరి19వ తేదీన తాష్కెంట్‌లో భారత ప్రధాని స్వర్గీయశాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేసిన దరిమిలా ప్రతి సంవత్సరం సోవియెట్ యూనియన్ వార్షికోత్సవాన్ని పాటిస్తున్నది.

—:o:—

## 125 అసెంబ్లీ స్థానాలకు బంగ్లా కాంగ్రెసు పోటీ

కలకత్తా, జనవరి 11: బెంగాల్ శాసన సభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో 125 స్థానాలకు పోటీ చేయాలని బంగ్లా కాంగ్రెస్ సంకల్పించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌కుమార్ ధారా గతరాత్రి పి. టి. ఐ. విలేకరికి ఈ విషయం తెలియజేస్తూ లోక్‌సభకు, శాసన సభకు పోటీచేసే స్థానాల సంఖ్యకై తుది నిర్ణయాన్ని జనవరి 15 లోగా తీసుకోనడం జరుగుతుందన్నారు.

ఇలా వుండగా, ప్రజాసోషలిస్టు పార్టీ పశ్చిమబెంగాల్ విభాగం నాయకులు సీట్ల పర్దుబాట్ల గురించి ఎన్నికల సమయంలో అనుసరించదగు కార్యక్రమం గురించి శ్రీ ధారతోను, ఇతర బంగ్లాకాంగ్రెస్ నాయకులతోను చర్చలు జరిపారు.

## షటిల్ బ్యాడ్మింటన్‌లో మైసూర్ జూనియర్స్ గెలుపు

హైదరాబాద్: ఇక్కడ జరుగుతున్న అంతర్ రాష్ట్ర షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో జూనియర్స్ ఫైనల్స్‌లో మైసూరు జట్టు నిన్న ఉత్తరప్రదేశ్ జట్టు 3—0 స్కోరులో ఫైనల్స్‌లో వోడించి వారంగే కప్పును గెలుచుకొన్నది.

## అంతర్విశ్వవిద్యాలయాల క్రికెట్: విశాఖలో జోన్ ఫైనల్స్

విశాఖపట్నం, జనవరి 11: దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ ఫైనల్స్ నిన్న ఇక్కడ మద్రాసు, బెంగుళూరు జట్ల మధ్య ప్రారంభమయినవి.

బెంగుళూరు జట్టు బ్యాటింగ్ ప్రారంభించి రెండు వికెట్ల నష్టానికి 100 పరుగులు తీయడంతో గత ఏడాది జోన్ చాంపియన్ అయిన బెంగుళూరుకు వుంచి స్కోరు తగినది అనిపించారు. అయితే మద్రాసు బౌలర్ భార్గవ మెహతా ఆ తర్వాత 36 పరుగులకు 8 వికెట్లను పడగొట్టడంతో బెంగుళూరు జట్టు 131 పరుగులకే అవుటయింది.

మద్రాసు మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి నిన్న ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 82 పరుగులు సాధించింది.

ఈ పోటీ ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రౌండ్స్‌లో జరుగుతోంది.

## క్రికెట్‌లో కేరళపై సింహళ జట్టు గెలుపు

తిరువనంతపురం: ఇక్కడ కేరళ, సింహళ జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో సింహళ జట్టు నిన్న కేరళను 146 పరుగులతో వోడించింది.

తొలి స్కోరు వివరాలు: సింహళ మొదటి ఇన్నింగ్స్ 6 వికెట్లకు 308 పరుగులు (డిక్లేర్), కేరళ మొదటి ఇన్నింగ్స్—181 పరుగులు సింహళం రెండవ ఇన్నింగ్స్—119 కేరళ రెండవ ఇన్నింగ్స్—100.

క్రికెట్ మాచ్

ఆల్ సిలోన్ XI Vs. ఆంధ్రప్రదేశ్ చీఫ్‌మినిస్టర్స్ XI

గుంటూరు బస్కోలందు రెడ్డి స్టేడియంలో

16, 17, 18 జనవరి, 1971 తేదీలలో జరుగును.

| ప్రవేశరుసుములు: | సీజన్ | డైరీ |
|---|---|---|
| కుర్చీ 'సి' | రు. 25 | రు. 10 |
| కవర్డ్ గ్యాలరీ | రు. 10 | రు. 5 |
| అన్‌కవర్డ్ గ్యాలరి | రు. 5 | రు. 2 |

విద్యార్థులకు 5% తగ్గింపు. అన్‌కవర్డ్ గ్యాలరీలో హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు. 3 రోజులకు కలిపి 1 రూ. మాత్రమే. ఈ టిక్కెట్లను గుంటూరు, జిల్లా విద్యాశాఖాధికారి నుండి పొందవచ్చును.

టిక్కెట్లకు, స్టాల్స్‌కు సంప్రదించండి:

పి. ఎస్. వెంకటేశ్వరరావు, గౌరవ కార్యదర్శి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, బ్రహ్మానందరెడ్డి స్టేడియం, గుంటూరు. (పిన్: 21961)

మీ పేరు ఓటర్ల జాబితాలో వున్నదా?

మీరు 1 జనవరి 1970 తేదీ నాటికి 21 సంవత్సరములు లేక అంతకు మించి వయసు కలిగియున్నవారైతే రాగల సాధారణ ఎన్నికలలో ఓటు వేయుటకు మీరు హక్కు కలిగియుంటారు.

మీ పేరు ఓటర్ల జాబితాలో వున్నదో లేదో ధృవపర్చుకొనండి. మీ పేరు నమోదు కాకుంటే మీరు ఓటు వేసే హక్కును కోల్పోతారు.

మీ పేరు ఓటర్ల జాబితాలో లేకుంటే మీ నియోజకవర్గం యొక్క ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరును వెంటనే సంప్రదించండి. జంటనగరాలలో అయితే హైదరాబాదు, సికిందరాబాదులకు సంబంధించి, డిప్యూటీ కమీషనరు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదు లేదా అసిస్టెంట్ కమీషనర్, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, సికింద్రాబాదు డివిజను మరియు పరిసర ప్రాంత వారు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా తహసీల్దార్‌ను ఎట్టి పరిస్థితులలోనూ 15 జనవరి 1971 తేదీలోగా సంప్రదించవలెను.

ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకొనుటకు దరఖాస్తు వారం తుది 10 పైసల పోస్టుమార్కు

చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్

రేపే విడుదల!

శ్రీ విజయా టాకీస్ నవరంగ్ థియేటర్ } విజయవాడ

కృష్ణమహల్ లీలామహల్ } గుంటూరు

నవరంగ్ థియేటర్ లీలామహల్ } విశాఖపట్నం

శ్యామలా టాకీస్ వీరభద్రా పిక్చర్స్ పేలెస్ } రాజమండ్రి

విజై టాకీస్ వెంకటేశ్వర టాకీస్ } కాకినాడ

కనకమహల్ లీలామహల్ } నెల్లూరు

అలంకార్ టాకీస్... తెనాలి

శ్రీకృష్ణ సినిమా... విజయనగరం

శ్రీరామామహల్... ఏలూరు

పద్మశ్రీ పిక్చర్ పేలెస్... భీమవరం

నటరాజ పిక్చర్ పేలెస్ కృష్ణ కిశోర్ } మచిలీపట్నం

నీలామహల్... గుడివాడ

శ్రీనివాసామహల్... శ్రీకాకుళం

శ్రీ వెంకటేశ్వర టాకీస్ (థియేటర్ డీలక్స్) } అమలాపురం

నరేంద్ర చిత్రమందిర్... తణుకు

విజయా టాకీస్... తాడేపల్లిగూడెం

శ్రీ ప్రమీలా మహల్... అనకాపల్లి

భవానీ థియేటర్... చీరాల

శ్రీ రామా పిక్చర్ పేలెస్... ఒంగోలు

నవరత్నా టాకీస్... పార్వతీపురం

శ్రీ సుబ్బరాయ పిక్చర్ పేలెస్... పామర్రు

రత్నం టాకీస్... పాలకొల్లు

రాజగోపాల్ పిక్చర్ పేలెస్... రామచంద్రపురం

శాంతి (ఎ.సి) ... హైదరాబాద్

థియేటర్ అంజలి... సికింద్రాబాద్

రాజరాజేశ్వరి టాకీస్... వరంగల్

శ్రీనివాస మహల్, ప్రభాత్ టాకీస్.... } ఖమ్మంమెట్టు

అశోక్ టాకీస్... నిజామాబాద్

ప్రతాప్ టాకీస్... తిరుపతి

అలంకార్ టాకీస్... కర్నూలు

నీలం థియేటర్... అనంతపురం

రౌనక్ పిక్చర్ పేలెస్... కడప

ముబారక్ టాకీస్... బళ్లారి

ప్రతాప్ పిక్చర్ పేలెస్... నంద్యాల

గీతా చిత్రాలయ... గుంతకల్

ఉదయం ఆటతో ప్రారంభం

జగపతి ఆర్ట్ పిక్చర్స్

దసరాబుల్లోడు

(పూర్తి దరగుల చిత్రం)

నిర్మాత-దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్, B.A.

లక్ష్మీ ఫిలింస్

LAKSHMI

పాటలు-మాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి.మహదేవన్

కెమెరా: ఎస్.వెంకటరత్నం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Naeeswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226